prajamantalau daily pages (19-10)_vijayatha pages (11-01) dummy pages 1,2 pages.qxd 10/19/2023 5:23 AM Page 1

Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 4 సంచిక : 116
పేజిలు - 8 వెల- రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

గురువారం 19, అక్టోబర్-2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## పవన్ కల్యాణ్‌తో కిషన్ రెడ్డి, లక్ష్మణ్ భేటీ



2లో..

# బిఆర్ఎస్ గెలిస్తేనే అభివృద్ధి

- కాంగ్రెస్ గెలిస్తే కరెంట్‌కు రాంరాం
- దళితబంధుకు జైబీమ్ తప్పదు
- పాలమూరు ఎత్తిపోతలతో ఈ ప్రాంతం బంగారు తునక
- చావునోట్లో తలపెడితే తెలంగాణ ఇచ్చారు
- 3 గంటల కరెంట్ అన్నోళ్లను గమనించండి
- మరో పదేళ్లు ఇలాగే సాగితే తెలంగాణ పురోగమిస్తది
- కాంగ్రెస్,బిజెపిలతో జాగ్రత్తగా ఉండాలి
- జడ్చర్ల సభలో సిఎం కెసిఆర్ పిలుపు



మహబూబ్‌నగర్,అక్టోబర్18 : పొరపాటున కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధుకు రాంరాం.. దళితబంధుకు జైభీమ్ చెబుతుందని.. కరెంటు కాటగలుస్తుంది జాగ్రత్త అంటూ రైతులు, ప్రజలను సీఎం కేసీఆర్ హెచ్చరించారు. తెలంగాణ ఇచ్చానని గొప్పలు చెబుతున్న కాంగ్రెస్..చావునోట్లో తలకాయి పెడితేనే ఇచ్చిందన్నారు. పాలమూరు-రంగారెడ్డి పూర్తి అయితే బంగారు తునకగా మారుతుందన్నారు. జడ్చర్ల ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. 'నిన్నగాక మొన్నం మేనిఫెస్టో విడుదల చేశాం. పెన్షన్ ఇస్తే ఓట్ల కోసం లంగమాటలు చెప్పలే. సంసారం చేసినట్లు.. ఎట్లైతే మంచిగనడుస్తదో అట్ల చేసుకుంటుపోయాం అన్నారు. రైతుల కోసం పట్టుపట్టి.. జట్టుగట్టి చెట్టుకొకరు.. గుట్టకొకరు అయ్యారు కాబట్టి నా రైతుబిడ్డలు. బొంబాయి వలసపోయారు కాబట్టి ఆ బతుకులు మారాలని ఎవరూ చెప్పకుండా నేను డిజైన్ చేసిందే.. నేను పుట్టించిందే రైతుబంధు పథకం. ఈ పథకం ప్రపంచంలో, భారతదేశంలో ఎక్కడా లేదు. ఇవాళ నెత్తి మాసినోడు వచ్చి అడ్డంపొడువు మాట్లాడుతరు. ఎప్పుడైనా రైతుబంధు అనే స్కీమ్ విన్నమా? బీఆర్ఎస్ గవర్నమెంట్ లేకముందు విన్నమా? గొడగొడ ఎడిస్తే కూడా పట్టించుకోలే' అని గుర్తు చేశారు. ఎనకట పటాకులు కాలినట్లు కరెంటు మిగతా 2లో..

# ప్రముఖులకు పరీక్ష

- కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతల్లో ముఖ్యులు
- భట్టి విక్రమార్క, ఉత్తమ్, కోమటిరెడ్డిలకు గట్టి పోటీ



2లో..

## హైదరాబాద్ చేరుకున్న రాహుల్,ప్రియాంక

ఘనంగా స్వాగతం పలికిన కాంగ్రెస్ నేతలు
ములుగు రామప్పను సందర్శించిన నేతలు
ఆరు గ్యారెంటీ కార్డులతో రామప్పలో పూజలు



హైదరాబాద్/ములుగు,అక్టోబర్18 : తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ దూకుడు పెంచింది. ఇప్పటికే తొలి జాబితా ప్రకటించగా.. బుధవారం నుంచి ఎన్నికల ప్రచారం మొదలుపెట్టింది. జాతీయ అగ్రనేతలను ప్రచారంలోకి కాంగ్రెస్ దించింది. అందులో భాగంగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తెలంగాణ ఎన్నికల ప్రచారంలోకి దిగారు. బుధవారం ఇరువురు తెలంగాణ పర్యటనకు వచ్చారు. బుధవారం సాయంత్రం హైదరాబాద్‌లోని బేగంపేట ఎయిర్‌పోర్ట్‌కు రాహుల్, ప్రియాంక చేరుకోగా.. రాష్ట్ర నేతలు పుష్పగుచ్చాలు

మిగతా 2లో..

## రాహుల్ ఎలక్షన్ గాంధీ పేరు మార్చుకోవాలి

- నిజామాబాద్‌లో బిఆర్ఎస్ బలంగా ఉంది
- 65ఏళ్లలో సాధ్యం కానిదీ తొమ్మిదేళ్లలో అయ్యింది
- కాంగ్రెస్‌తో ప్రజలకు ఏం అవసరం లేదు
- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజలకు కష్టాలు, కన్నీళ్లే
- విలేకరుల సమావేశంలో ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత

నిజామాబాద్,అక్టోబర్18 : రాహుల్ గాంధీ ఆయన పేరును ఎలక్షన్ గాంధీగా మార్చుకోవాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సూచించారు. ఎన్నికల వచ్చినప్పుడు వచ్చి ఏదో నాలుగు ముచ్చట్లు చెప్పి దానితో నాలుగు ఓట్లు వస్తాయని అనాలోచితమైన చర్య అని విమర్శించారు. తెలంగాణ చాలా జాగరూకతతో వ్యవహరించే సమాజమని, ఈ చైతన్యం కలిగిన ప్రజలు అని చెప్పారు. బోధన్‌లో నిర్వహించిన కార్యకర్తల సమావేశం, విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ ఎంత బలంగా ఉందంటే? ఎక్కడెక్కడి నాయకులు ఇక్కడికి వస్తున్న దాన్నిబట్టి చూస్తే అర్థమవుతుంది. మొన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వచ్చారని, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వస్తున్నారని, వచ్చే వారందరికీ స్వాగతం తెలిపారు. వచ్చే వారందరికీ స్వాగతం చెబుతున్నాం. వచ్చి మీరు ఏం చెప్తారో చెప్పండి. టూరిస్టులు వచ్చి చూడండి? నిజామాబాద్ మొత్తం తిరగండి. నిజామాబాద్ లో పచ్చబడ్డ పొలాలను చూడండి. మంచిగైన కాలువలను చూడండి. నిండుకుండలా ఉన్న ఎస్సారెస్పీని చూడండి. అన్నీ చూసి వెళ్లిపోండి కానీ ఇక్కడ ఉన్న సుహృద్భావ వాతావరణం చెడగొట్టకండి అని సూచించారు. 65 ఏళ్ల పాటు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజలకు కనీస వసతులు కల్పించలేదని విమర్శించారు. ఇలాంటి పరిస్థితుల్లో బీఆర్ఎస్‌తో కాంగ్రెస్ పార్టీ ఎలా పోటీ



పడుతుందని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీతో అవసరం లేదని తేల్చి చెప్పారు. రాహుల్ గాంధీ వస్తారట. స్వాగతం. వచ్చి అంకాపూర్ చికెన్ రుచి చూడండి. డిచ్పల్లి రామాలయాన్ని సందర్శించండి. బోధన్ వచ్చి ఆదిత్యాన్ని స్వీకరించండి. కానీ ఇక్కడ ఉన్న సుహృద్భావ వాతావరణాన్ని చెడగొట్టకండి అని సూచించారు. 65 ఏళ్ల పాటు రాష్ట్రాన్ని పరిపాలించిన కాంగ్రెస్ హయాంలో మిగతా 4లో..

## ప్రవళిక ఆత్మహత్య కేసులో పురోగతి

ప్రవళిక ప్రియుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు



2లో..

## కాంగ్రెస్‌లో మరోమారు సిఎం సీటు రచ్చ

- అప్పడే మొదలయిన అధికార రేసు
- పోటీలో ఐదారుగురు అభ్యర్థులు
- జానా వ్యాఖ్యలతో పార్టీలో కలకలం

వివరాలు 4లో..

## అవసరమైతే.. టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళన



- బీఆర్ఎస్‌ను మళ్లీ గెలిపిస్తే జాబ్ క్యాలెండర్
- టీఎస్‌పీఎస్సీ ద్వారా ప్రతి ఏటా ప్రభుత్వ ఖాళీల భర్తీ
- నిరుద్యోగ యువకుల కలలను నెరవేర్చేందుకు ప్రభుత్వం చొరవ
- 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీల భర్తీ శ్రీకారం
- ఇప్పటికే 1.30 లక్షల ఖాళీలను భర్తీ
- మిగిలిన వాటిని కూడా త్వరలో భర్తీ చేస్తాం
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీ రామారావు వెల్లడి

వివరాలు 2లో..

## కేసీఆర్‌పై పోటీ పై తన పేరు పరిశీలించండి

ట్విట్టర్ వేదికగా విజయశాంతి విజ్ఞప్తి



2లో..

## బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా యువత నిశ్శబ్ధయుద్ధం చేస్తోంది

- యువతను వెన్నుపోటు పొడిచిన చరిత్ర కేసీఆర్‌ది
- తెలంగాణ వెనకబాటుకు కారణం కాంగ్రెస్ పార్టే
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి



హైదరాబాద్/అక్టోబర్18 : రాష్ట్రంలో నిశ్శబ్ధంగా ఉన్న యువత.. కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా పనిచేస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. యువతను వెన్నుపోటు పొడిచిన చరిత్ర కేసీఆర్‌ది అయితే.. తెలంగాణ వెనకబాటుకు కారణం కాంగ్రెస్ పార్టేనని మండిపడ్డారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పెద్దపల్లికి చెందిన బీఆర్ఎస్ జెడ్పీటీసీ సంధ్యారాణితో పాటు పలువురు సింగరేణి కార్మికులు.. కిషన్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి సమక్షంలో బీజేపీలోకి చేరారు. మిగతా 2లో..

## ప్రజానాడి




## పెద్దపల్లి, గద్వాల్‌లలో కాంగ్రెస్ పార్టీకి షాక్

పలువురు నేతలు నేతల రాజీనామాలు..!



పెద్దపల్లి,,అక్టోబర్18 : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ క్రమంగా వ్ంజుకుంటున్నది. అధికార బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రకటనతో పాటు తొలి విడుత ప్రచారం చేస్తూ దూసుకెళ్తున్నది. మరోవైపు ప్రతిపక్ష పార్టీల నేతలు.. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ నేతలు విభేదాలతో వీధిన పడుతున్నారు. మంగళవారం రాష్ట్ర పర్యటనకు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ రానుండగా.. పెద్దపల్లి, గద్వాల్ జిల్లాల్లో షాక్‌ల మీద షాక్‌లు తగులుతున్నాయి. పెద్దపల్లిలో సీనియర్ కాంగ్రెస్ నేతలు సత్యనారాయణ రెడ్డి, వేముల రామ్మూర్తి తదితరులు పార్టీకి గుడ్ బై చెప్పేశారు.

## రైతులు, కేంద్ర ఉద్యోగులపై కేద్రం వారాల జల్లు

- పంటలకు మద్దతు ధర పెంపు
- గోధుమలకు కనీస మద్దతు ధర రూ.150 పెంపు
- కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు
- కేంద్ర ఉద్యోగులు, పెన్షనర్ల కరువు భత్యం పెంపు
- డీఏ పెంపు సహా , రైల్వే ఉద్యోగులకు బోనస్
- రైల్వే ఉద్యోగులకు కేంద్రం దసరా కనుక ప్రకటన
- ప్రధాని నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ,అక్టోబర్18
పండగ వేళ కేంద్ర ప్రభుత్వ, రైల్వే ఉద్యోగులతో పాటు అన్నదాతలకు కేంద్ర శుభవార్త తెలిపింది. ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ పెంపు సహా , రైల్వే ఉద్యోగులకు బోనస్, రబీ సీజన్‌లో ఆరు పంటలకు కనీస మద్దతు ధర పెంపు వంటి వాటికి కేబినెట్ ఆమోదం తెలిపింది. 2024-2025 రబీ సీజన్‌కు గానూ గోధుమ, బార్లీ, సన్‌ఫ్లవర్, శనగ, ఆవాలు, కందులు ఆరు పంటలకు కనీస మద్దతు ధర పెంపునకు కేబినెట్ ఆమోదం తెలిపింది. గోధుమలకు కనీస మద్దతు ధరను క్వింటాలుకు రూ.150 పెంచుతూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. తాజా నిర్ణయం ప్రకారం.. గోధుమల కనీస మద్దతు ధరను రూ.150 పెంచడంతో క్వింటా గోధుమల ధర రూ.2,275కు చేరుకుంది. అలాగే బార్లీపై రూ.115 పెంచి రూ.1850బీ శెనగపై రూ.105 పెంచి రూ.5440బీ కందులుపై



రూ.425 పెంచి రూ.6425బీ ఆవాలుపై రూ.200 పెంచి రూ.5650బీ సన్‌ఫ్లవర్‌పై రూ.150 పెంచి రూ.5,800గా కనీస మద్దతు ధరగా నిర్ణయించారు. కేబినెట్ సమావేశం అనంతరం నిర్ణయాలను కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ మీడియాకు తెలిపారు. పండుగకు ముందే ప్రభుత్వోద్యోగులకు, పెన్షనర్లకు మోడీ

# కేసీఆర్‌పై పోటీ పై తన పేరు పరిశీలించండి

## ట్విట్టర్ వేదికగా విజయశాంతి విజ్ఞప్తి

హైదరాబాద్,అక్టోబర్18 : బీజేపీ సీనియర్ నేత విజయశాంతి కొత్తగా తెరపైకి తెచ్చిన ప్రతిపాదనలు తెలంగాణ వ్యాప్తంగా సంచలనంగా మారింది. ఈ మేరకు విజయశాంతి చేసిన ట్వీట్ సోషల్ మీడయా వేదికగా దుమారమే రేపుతోంది. గత కొంతకాలంగా బీజేపీలోనే ఉన్నప్పటికీ విజయశాంతి అంతగా ప్రచారంలోకి రావడం లేదు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తారా..? చేస్తే ఎక్కడి నుంచి బరిలోకి దిగుతారన్న దానిపై ఇప్పటికీ స్పష్టత లేదు. అయితే తాజాగా చేసిన ప్రతిపాదన సంచలనంగా మారతోంది. ముఖ్యమంత్రి కేసీఆర్‌పై పోటీ చేసేందుకు తన పేరు పరిశీలించాలంటూ ఆమె ట్విట్టర్ వేదికగా విజ్ఞప్తి చేశారు. అంతేకాదు తనతో పాటు పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ పోటీ అంశాన్ని కూడా ప్రధానంగా ప్రస్తావించారు. బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ ఈసారి ఎన్నికల్లో రెండు నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. అప్పటిలాగే గజ్వేల్ నియోజకవర్గంతో పాటు కామారెడ్డి నియోజకవర్గం నుంచి బరిలోకి దిగేందుకు ప్లాన్ చేసుకున్నారు. ఈ నేపథ్యంలోనే కామారెడ్డి నుంచి పోటీ చేసేందుకు తనకు అవకాశం కల్పించాలని విజయశాంతి బీజేపీ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. అలాగే గజ్వేల్ నియోజకవర్గం నుంచి బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ పేరును కూడా పరిశీలించాలంటూ కోరారు. అయితే ఇది తన మాటలా కాకుండా.. సగటు తెలంగాణ బీజేపీ కార్యకర్త కోరుకుంటున్నారంటూ చెప్పుకొచ్చారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ ఉద్దేశం తనకు లేదని ముందు నుంచి చెప్పుకుంటూ వచ్చిన విజయశాంతి.. అధిష్టానం తీసుకునే వ్యూహాత్మక నిర్ణయాలను తప్పకుండా పాటించాల్సి ఉంటుందన్నారు. మరోవైపు తెలంగాణను కాపాడేందుకు ప్రస్తుత పరిస్థితుల్లో బీజేపీయే సరైన వేదిక అని బీజేపీ నేత ఈటెల రాజేందర్ అంటున్నారు. కేసీఆర్‌ను ఓడగొట్టాలని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారని చెప్పారు. హుజురాబాద్ ఎన్నికల సమయంలో ప్రజలను కేసీఆర్ పెట్టిన ఇబ్బందులు చూసే గజ్వేల్‌లో పోటీ చేయాలని ఫిక్స్ అయ్యానన్నారు ఈటల. తాను గజ్వేల్‌కు వెళ్లకముందే.. వందలాది మంది నేతలు, సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు మద్దతుగా నిలుస్తున్నారన్నారు. గజ్వేల్ ప్రజల హృదయాల్లో కేసీఆర్ ఉన్నారో.. తామున్నామో వచ్చే నవంబర్ 30న తేలిపోతుందన్నారు. అభివృద్ధి, ఆత్మగౌరవానికి ప్రత్యామ్నాయం కాదని గజ్వేల్ ప్రజలు భావిస్తున్నారని చెప్పారు ఈటల రాజేందర్. అయితే తాజాగా విజయశాంతి ట్వీట్ భారతీయ జనతా పార్టీ వర్గాల్లో కలకలం రేపుతోంది. ఇదిలావుంటే బండి సంజయ్.. కేసీఆర్ పై పోటీ చేస్తారన్న ఇప్పటి వరకు రాలేదు. పైగా గజ్వేల్ నుంచి తాను పోటీ చేస్తున్నానని ఈటల రాజేందర్ పదే పదే చెబుతూ వస్తున్నారు. తాను రెండు నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్నానని హుజూరాబాద్ తో పాటు కేసీఆర్ పైనా గజ్వేల్ లో పోటీ చేస్తానని అంటున్నారు. తననకు చాలా మంది సహకరిస్తున్నారని వారందర్నీ హరీష్ రావు బెదిరిస్తున్నారని ఆరోపించారు. తాజాగా బండి సంజయ్ గజ్వేల్ నుంచి పోటీ అంశం ఆసక్తికరంగా మారింది. మరోవైపు కామారెడ్డిలో కేసీఆర్‌పై పోటీ అంశం బీజేపీ హైకమాండ్ ఇంకా నిర్ణయానికి రాలేదు. రాష్ట్ర స్థాయి నేతను కేసీఆర్‌పై బరిలోకి దింపాలని యోచిస్తోంది. ఈ క్రమంలో విజయశాంతి తన పేరును పరిశీలించాలంటూ సోషల్ మీడియా వేదిక చెప్పడం.. బీజేపీ నేతలను కాస్త తికమక పెట్టేలా ఉందని భావిస్తున్నారు. కేంద్ర పార్టీ నేతలతో సన్నిహిత సంబంధాలు ఉన్న విజయశాంతి.. ఇటీవల కాలంలో పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. ఆందోళనల కమిటీ చైర్మన్ బాధ్యతలు అప్పగించినా పెద్దగా ఎక్కడా కనిపించలేదు. అలాంటిది బీజేపీ తొలి జాబిత సిద్ధం చేస్తున్న తరుణంలో.. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి దూరం అని చెప్పుకుంటూనే హైకమాండ్ టిక్కెట్ ఇస్తే మాత్రం రెడీ అంటున్నారు. ఆమె వరకూ ఓకే కానీ.. బండి సంజయ్ పేరును కూడా ప్రస్తావించడం మాత్రం బీజేపీ నేతల్లో అంతు చిక్కని ప్రశ్నగా మారింది.



# ప్రవళిక ఆత్మహత్య కేసులో పురోగతి

## ప్రవళిక ప్రియుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు



హైదరాబాద్,అక్టోబర్18 : ప్రవళిక ఆత్మహత్య కేసులో పోలీసులు పురోగతి సాధించారు. ఆమె ప్రియుడు శివరాంను అదుపులోకి తీసుకున్నారు. ప్రియుడి వేధింపుల వల్లనే ప్రవళిక ఆత్మహత్య చేసుకుందని పోలీసులు చెబుతున్నారు. ప్రవళిక ఆత్మహత్యతో పలువురు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఆందోళన చేసిన వారిపై కేసులు నమోదవుతున్నాయి.13 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. బీజేపీ ఎంపీ లక్ష్మణ్, ఓయూ జేఏసీ చైర్మన్ సురేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు ఫిరోజ్ ఖాన్, అనిల్ కుమార్, బీజేవైఎం నాయకులు భాను ప్రకాష్‌తో పాటు మరికొంత మంది కేసులు నమోదు చేశారు. చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. 143,148, 341, 332, 49 సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. హైదరాబాద్‌లో శివరామ్ అనే యువకుడి వేధింపుల కారణంగానే ప్రవళిక ఆత్మహత్య చేసుకుందని ఆమె కుటుంబసభ్యులు పేర్కొన్నారు. తమ బిడ్డ చావును రాజకీయం చేయవద్దని కోరారు. ఏమైనా రాజకీయాలు ఉంటే పార్టీలే చూసుకోవాలని, బిడ్డను కోల్పోయిన దుఃఖంలో తాము ఉన్నామని.. పరామర్శలతో, ప్రశ్నలతో తమను వేధించవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం ప్రవళిక తల్లి విజయ, సోదరుడు ప్రణయ్ వేర్వేరు వీడియోలను విడుదల చేశారు. తాను గ్రామంలో కూలీ పనులకు వెళ్లానని.. తన పిల్లలు ప్రవళిక, ప్రణయ్‌కు మంచి చదువులు చెప్పించేందుకు రెండేళ్ల క్రితం హైదరాబాద్‌కు పంపినట్లు వీడియోలో విజయ తెలిపింది.

# కరీంనగర్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాం : గంగుల కమలాకర్



కరీంనగర్,అక్టోబర్18 : హిందూ, ముస్లింలు కలిసి ఉంటేనే అభివృద్ధి జరుగుతుంది. మత సామరస్యాన్ని పెంపొందించి అభివృద్ధి సాధించామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. బుధవారం కరీంనగర్‌లో మంత్రి కేటీఆర్‌తో కలిసి బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వరుసగా మూడు సార్లు నన్ను గెలిపించారు. నాకంటే ముందు అనేకమంది మంత్రులుగా, ఎమ్మెల్యేలుగా పని చేశారు. అయినా కరీంనగర్‌లో అభివృద్ధి శూన్యం అన్నారు. ఉమ్మడి రాష్ట్ర పాలనలో కోటి రూపాయల నిధులు ఇవ్వమంటే ఇవ్వలేదు. నేడు బీఆర్ఎస్ పాలనలో రూ.300 కోట్లతో కరీంనగర్ పట్టణాన్ని అభివృద్ధి చేసుకున్నామని చెప్పారు. దేశంలోనే కేసీఆర్ సరితూగే నాయకుడు లేడన్నారు. రాష్ట్రాన్ని ఢిల్లీ పాలకుల చేతుల్లో పెడితే మన భవిష్యత్ ఆగం అవుతుందని పేర్కొన్నారు. కౌన్సిలర్‌గా, కార్పొరేటర్‌గా, ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్నా, ఏ పదవిలో ఉన్నా ప్రజల మధ్యనే ఉన్నాను. మరోసారి గెలిపిస్తే మరింతగా అభివృద్ధి చేస్తానని హామీనిచ్చారు.

# ప్రవళిక కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తాం : మంత్రి కెటిఆర్ హామీ



హైదరాబాద్,అక్టోబర్18 : ప్రగతి భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్‌ను మ్రి ప్రవళిక కుటుంబ సభ్యులు బుధవారం ఉదయం కలిశారు. ఈ సందర్భంగా ప్రవళిక కుటుంబ సభ్యులకు మంత్రి కేటీఆర్ ధైర్యం చెప్పారు. కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రవళిక కుటుంబానికి జరిగిన నష్టాన్ని పూడ్చలేం అని పేర్కొన్నారు. నిందితుడిని పట్టుకుని చట్టపరంగా శిక్షపడేలా చూస్తామన్నారు. ప్రవళిక కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకుంటాం.. ఒకరికి ఉద్యోగం ఇస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. కేటీఆర్‌ను కలిసిన అనంతరం ప్రవళిక సోదరుడు ప్రణయ్ మాట్లాడుతూ.. కేసు పురోగతిపై డీజీపీతో మాట్లాడినట్లు కేటీఆర్ చెప్పారని తెలిపారు. తమ కుటుంబానికి అండగా ఉంటామని కేటీఆర్ హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో కేటీఆర్‌ను ప్రవళిక తల్లితండ్రులు, తమ్ముడు ప్రణయ్ కలిశారు. అయితే బుధవారం ఉదయం కరీంనగర్?లో పర్యటించిన మంత్రి కేటీఆర్ ఈ వ్యవహారంపై స్పందించారు."ప్రవళిక మృతిని కూడా రాజకీయం చేశారు. ప్రవళిక కుటుంబ సభ్యులు న్యాయం చేయాలని కోరారు. కుటుంబాన్ని ఆదుకుంటాం. వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇప్పిస్తాం. అంతే కాకుండా ఆ అమ్మాయిని వేధించిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసు కుంటాం.ఇఘటనలు జరగకుండా ముందుగా జాగ్రత్తపడతాం." అని కేటీఆర్ తెలిపారు.

# హైదరాబాద్ చేరుకున్న రాహుల్,ప్రియాంక

(మొదటిపేజీ తరువాయి)

అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం వెంటనే బేగంపేట నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో ములుగు జిల్లాలోని రామప్ప గుడికి చేరుకున్నారు. రామప్ప దేవాలయంలో రాహుల్, ప్రియాంక ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీల కార్డును దేవుడి పాదాల వద్ద ఉంచి పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డితో పాటు ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, రాష్ట్ర కాంగ్రెస్ నేతలందరూ పాల్గొన్నారు. పూజలు అనంతరం తొలి విడత బస్సు యాత్రను దేవాలయం వద్ద ప్రారంభించారు. తొలి రోజు 25 కిలోమీటర్ల మేర బస్సు యాత్ర జరగనుండగా.. రాత్రి ములుగులో బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ బహిరంగ సభలో మహిళా డిక్లరేషన్‌ను రాహుల్, ప్రియాంక ప్రకటించనున్నారు. ఈ డిక్లరేషన్‌లో మహిళలకు పలు హామీలు ఇవ్వనున్నారు. ఇప్పటికే మహిళలకు నెలకు రూ.2,500 భృతితో పాటు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. అలాగే విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటర్లు అందిస్తామని తెలిపింది. వీటితో పాటు మరికొన్ని హామీలను మహిళా డిక్లరేషన్‌లో ప్రకటించనున్నారని తెలుస్తోంది. రాష్ట్రంలో పురుష ఓటర్లకు సమానంగా మహిళా ఓటర్లు ఉన్నారు. దీంతో మహిళా ఓటర్లను ఆకట్టుకోవడంలో భాగంగా వారిపై వరాల జల్లులు కురిపించనున్నారు. అలాగే మూడు చోట్ల బహిరంగ సభలు నిర్వహించనున్నారు. ఇవాళ ములుగు బహిరంగ సభ ముగిసిన తర్వాత ప్రియాంకగాంధీ తిరిగి ఢిల్లీకి వెళతారు. రాహుల్ మాత్రం ఇక్కడే ఉండి ప్రచారం నిర్వహిస్తారు. దసరా తర్వాత రెండో విడత బస్సు యాత్రకు శ్రీకారం చుట్టనుండగా.. అప్పుడు ప్రియాంక గాంధీ ప్రచారం నిర్వహిస్తారు. ఇక ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత మూడో విడత బస్సు యాత్ర జరగనుండగా.. ఈ యాత్రలో సోనియాగాంధీ, మల్లిఖార్జున ఖర్గే పాల్గొనేలా కార్యాచరణ రూపొందిస్తున్నారు. తొలి విడత బస్సు యాత్ర ఆరు నియోజక వర్గాల్లో జరగనుంది. ఈ యాత్రతో కాంగ్రెస్ ప్రచారాన్ని ముమ్మరం చేయనుంది. వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ ప్రణాళికలు రచిస్తోంది. అందులో భాగంగా ఆరు గ్యారెంటీల పేరుతో కీలక హామీలు ప్రకటించింది. వీటిని బలంగా ప్రజల్లోకి తీసుకెళుతుంది. దీంతో పాటు అగ్రనేతలను ప్రచారంలోకి దించుతుంది.

# యువత నిశ్శబ్దయుద్ధం చేస్తోంది

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు బీజేపీలో చేరుతున్నారని కిషన్ రెడ్డి తెలిపారు. యువతను వెన్నుపోటు పొడిచిన చరిత్ర కేసీఆర్‌ది అయితే.. తెలంగాణ వెనుకబాటుకు కారణం కాంగ్రెస్ పార్టేనని మండిపడ్డారు. తెలంగాణ ప్రజలను ఓటు అడిగే హక్కు కాంగ్రెస్‌కు లేదన్నారు. రాబోయే రోజుల్లో బీజేపీ జాతీయ నాయకత్వం తెలంగాణలో పర్యటిస్తుందని వివరించారు. డబుల్? బెడ్?రూం పంపిణీ పేరుతో పేదలను, రుణమాఫీ పేరుతో రైతులను , మూడెకరాల భూమి పంపిణీ చేస్తానని దళితులను కేసీఆర్? మోసం చేస్తున్నారని కిషన్?రెడ్డి ధ్వజమెత్తారు. లక్షలాది దళిత కుటుంబాలుంటే.. కేవలం బీఆర్?ఎస్? కార్యకర్తలకే పథకం ఇచ్చుకుంటూ అందరికి ఇస్తున్నట్లు ప్రచారం చేసుకుంటున్నారని దుయ్యబట్టారు. గిరిజనబంధు ఇస్తానని చెప్పి అది ఇంకా ప్రారంభానికి నోచుకోలేదని.. గిరిజనులకు 6 శాతం నుంచి 10 శాతం అమలు చేయాల్సిన రిజర్వేషన్లు పేపర్?కే పరిమితమైందని దుయ్యబట్టారు. విద్యా ఉద్యోగాల్లో గిరిజనులకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. మహిళల పొదుపు సంఘాలకు పావలా వడ్డీతో రుణాలు ఇవ్వలేదన్నారు. బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్?మెంట్? ఎక్కడా ఇవ్వడం లేదన్నారు.

# పవన్ కల్యాణ్‌తో కిషన్ రెడ్డి, లక్ష్మణ్ భేటీ



హైదరాబాద్,అక్టోబర్18 : అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో తెలంగాణ రాజకీయాలు హీటెక్కుతున్నాయి. ఎత్తుకు పై ఎత్తులు వేస్తూ పార్టీలన్నీ వ్యూహాలకు పదును పెడుతున్నాయి. ప్రధాన పార్టీలతోపాటు.. తెలంగాణ సమరంలో పోటీచేసేందుకు పవన్ కల్యాణ్ నేతృత్వంలోని జనసేన కూడా సిద్ధమవుతోంది. 32 స్థానాల్లో పోటీచేయనున్నట్లు తెలంగాణ జనసేన నేతలు ప్రకటించారు. ఈ క్రమంలో తెలంగాణలో అధికారమే లక్ష్యంగా దూసుకెళ్తున్న బీజేపీ.. ఏపీలోని మిత్ర పార్టీ జనసేనను కలుపుకుని.. ఎన్నికల సంగ్రామంలో తలపడేందుకు ప్రయత్నాలను ముమ్మరం చేయడంతో రాజకీయ సమీకరణాలు ఒక్కసారిగా మారిపోయాయి. అభ్యర్థుల ప్రకటనకు ముందు తెలంగాణలో జనసేనతో ఉమ్మడి పోటీ గురించి బీజేపీ నేతలు బుధవారం ఆపార్టీ అధినేత పవన్ కల్యాణ్ తో చర్చలు జరిపారు. తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో ఉమ్మడిగా పోటీ చేసే అవకాశాలపై జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ తో.. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి, బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు, ఎంపీ డా. కె.లక్ష్మణ్ చర్చలు జరిపారు. హైదరాబాద్ లోని పవన్ కళ్యాణ్ కార్యాలయంలో ఈ సమావేశం జరిగింది. ఇప్పటికే జనసేన ఎన్డీఏలో భాగస్వామ్య పార్టీగా కొనసాగుతున్న విషయం విదితమే. ఇందులో భాగంగా తెలంగాణ ఎన్నికల్లో కలిసి పోటీ చేయడంపై ప్రధానంగా చర్చలు జరిపారు. ఈ సందర్భంగా జనసేన నాయకుల మనోగతాన్ని పవన్ కళ్యాణ్ బీజేపీ నేతలకు వివరించారు. 2014లో ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో తెలుగుదేశం, బీజేపీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేశామని, బీజేపీ అగ్ర నాయకుల కోరిక మేరకు హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికల నుంచి విరమించుకుని బీజేపీ అభ్యర్థుల విజయానికి కృషి చేశామని వివరించారు. ఇప్పుడు కనీసం 30 స్థానాల్లో అయినా పోటీ చేయకపోతే కార్యకర్తల స్థైర్యం దెబ్బ తింటుందని తెలంగాణ జనసేన నాయకులు చెబుతున్న విషయాన్ని కిషన్ రెడ్డి, లక్ష్మణ్ కు పవన్ కల్యాణ్ ఈ సందర్భంగా తెలియచేశారు. ఉమ్మడిగా పోటీ చేసే విషయమై ఒకటి రెండు రోజులలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఒకవేళ కలిసి పోటీచేస్తే.. ఎవరెన్ని స్థానాల్లో పోటీచేస్తారు..? జనసేనకు బీజేపీ ఎన్ని సీట్లు కేటాయిస్తుంది..? పొత్తుపై జనసేన అధినేత నిర్ణయం ఎలా ఉండనుంది%ా%? అనే విషయాలు ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది.

# రైతులు, కేంద్ర ఉద్యోగులపై కేద్రం వారాల జల్లు

ప్రభుత్వం పెద్ద కానుకను అందించింది. కేబినెట్ సమావేశంలో కేంద్ర ఉద్యోగులు, పెన్షనర్ల కరువు భత్యం పెంపునకు ఆమోదం తెలిపింది. డియర్‌నెస్ అలవెన్స్‌లో 4 శాతం పెంపుతో 42 శాతం నుంచి 46 శాతానికి పెంచారు. అక్టోబరు 18 నాడు మంత్రివర్గ సమావేశం జరిగింది. దీనిలో డియర్‌నెస్ అలవెన్స్ పెంపునకు ఆమోదం లభించింది. కరువు భత్యం పెంపుతో పాటు కేంద్ర ఉద్యోగులు, పెన్షనర్లకు అక్టోబర్ నెల జీతం కూడా వచ్చే అవకాశాలు ఉన్నాయి. జూలై నుండి సెప్టెంబర్ వరకు ఉన్న బకాయిలను కూడా అక్టోబర్ నెల జీతంతో పాటు కేంద్ర ఉద్యోగులు.. పెన్షనర్లకు ఇవ్వవచ్చు. నవరాత్రి ఉత్సవాలు అక్టోబర్ 15 నుండి ప్రారంభమయ్యాయి. అక్టోబర్ 24న దసరా, నవంబర్ 12న దీపావళి. ఈ పండుగల కల్లా కేంద్ర ఉద్యోగులు, పెన్షనర్లకు డియర్‌నెస్ అలవెన్స్‌ను పెంచాలని మోడీ ప్రభుత్వం నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో 47 లక్షల మంది ఉద్యోగులు, 68 లక్షల మంది పెన్షనర్లకు లబ్ధి చేకూరనుంది. డియ ర్‌నెస్ అలవెన్స్ పెంపుతో కేంద్ర ఉద్యోగులు, పెన్షనర్లు ద్రవ్యోల్బణం నుంచి ఉపశమనం పొందుతారు. ఇటీవలి కాలంలో ఆహార ద్రవ్యోల్బణం బాగా పెరిగింది. అయితే, రిటైల్ ద్రవ్యోల్బణం ఆగస్టులో 6.83 శాతంగా ఉన్న సెప్టెంబర్‌లో 5.02 శాతానికి పడిపోయింది. దీపావళికి ముందు రైల్వే ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. రైల్వే ఉద్యోగులకు వారి 78 రోజుల జీతంతో సమానంగా బోనస్ ఇచ్చేందుకు కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ చర్య వల్ల 11.07 లక్షల మంది జాతీయ రవాణా సంస్థలోని నాన్ గెజిటెడ్ ఉద్యోగులకు ప్రయోజనం చేకూరనుంది. బోనస్ చెల్లింపు వల్ల ప్రభుత్వ ఖజానాపై రూ.1968.87 కోట్ల భారం పడుతుందని భావిస్తున్నట్లు మంత్రి అనురాగ్ ఠాకూర్ తెలిపారు. సమాచార, ప్రసార శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ ప్రకటన చేస్తూ.. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గం 2022–23 ఆర్థిక సంవత్సరానికి 78 రోజుల వేతనానికి సమానమైన ఉత్పాదకత లింక్డ్ బోనస్ ని అన్ని అర్హతలు కలిగిన నాన్ గెజిటెడ్ రైల్వేలకు ఆమోదించిందని తెలిపారు. 2022–2023 ఆర్థిక సంవత్సరానికి గాను 78 రోజులకు సమానమైన వేతనాన్ని బోనస్‌గా చెల్లించనున్నారు. రైల్వేలోని ఆర్పీఎఫ్, ఆర్పీఎస్ఎఫ్ సిబ్బంది మినహా ట్రాక్ మెయింటెయినర్లు, లోకో పైలట్లు, రైలు మేనేజర్లు (గార్డులు), స్టేషన్ మాస్టర్లు, సూపర్‌వైజర్లు, టెక్నీషియన్లు, టెక్నీషియన్ హెల్పర్లు, పాయింట్‌మెన్, మినిస్టీరియల్ సిబ్బంది, ఇతర గ్రూప్ 'సి' సిబ్బందికి ఈ నిర్ణయం ప్రయోజనం చేకూరుస్తుంది.

# అవసరమైతే.. టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళన

## ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీ రామారావు వెల్లడి



కరీంనగర్,అక్టోబర్18 : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను మళ్లీ గెలిపిస్తే ఉద్యోగాల క్యాలెండర్‌ను ప్రకటించి టీఎస్‌పీఎస్సీ ద్వారా ప్రతి ఏటా ప్రభుత్వ ఖాళీలకు రిక్రూట్‌మెంట్ చేస్తామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీ రామారావు తెలిపారు. నిరుద్యోగ యువకుల ప్రభుత్వ ఉద్యోగ కలలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని గత తొమ్మిదిన్నరేళ్లలో 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీల భర్తీకి శ్రీకారం చుట్టిందని రామారావు తెలిపారు. ఇప్పటికే 1.30 లక్షల ఖాళీలను భర్తీ చేశామని, మిగిలిన వాటిని కూడా త్వరలో భర్తీ చేస్తామని బుధవారం కరీంనగర్ పట్టణంలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో మంత్రి మంత్రి హామీ ఇచ్చారు. ఇటీవల హైదరాబాద్‌లో ప్రవల్లిక మృతిపై రామారావు మాట్లాడుతూ, ఈ అంశాన్ని రాజకీయం చేస్తున్న ప్రతిపక్ష పార్టీలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఒక యువకుడిపై వేధింపుల కారణంగా ఆమె ఆత్మహత్యకు పాల్పడినప్పటికీ, ప్రతిపక్ష పార్టీలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రభుత్వాన్ని నిందిస్తున్నాయి. ఆ కుటుంబం తనను సంప్రదించి నిందితులకు ఉరిశిక్ష విధించాలని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. ప్రవల్లిక సోదరుడికి ఉద్యోగంతోపాటు కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారు. మోదీ చెప్పిన రూ.15 లక్షలు వచ్చినవారు బీజేపీకి.. రైతుబంధు వచ్చినవారు బీఆర్?ఎస్?కు ఓటు వేయాలని సూచించారు. కరీంనగర్ నుంచి గెలిచిన ఎంపీ బండి సంజయ్?.. ఈ ఐదేళ్లలో ఏదైనా పని చేశారా అని ప్రశ్నించారు. మోదీ ఎవరికి దేవుడో బండి సంజయ్ చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్? ఎప్పుడూ మతం పేరుతో రాజకీయాలు చేయలేదని.. 9 ఏళ్లుగా తెలంగాణ ప్రజలంతా ప్రశాంతంగా జీవిస్తున్నారని స్పష్టం చేశారు. నిజమైన హిందువు ఎవరూ ఇతర మతాలపై దుమ్మెత్తిపోయరని వ్యాఖ్యానించారు.తెలంగాణ ఉద్యమానికి కరీంనగర్?లోనే బీజం పడిందని.. కొత్త రాష్ట్రాన్ని రెండుసార్లు కేసీఆర్? చేతుల్లో పెట్టారని కేటీఆర్ అన్నారు. బీఆర్?ఎస్? పాలనలో ఎన్ని మార్పులు వచ్చాయో గమనించాలని ప్రజలకు సూచించారు. కరీంనగర్?లో ఎన్ని పనులు పూర్తి చేశామో చూడాలని కోరారు. ముఖ్యంగా ఉమ్మడి కరీంనగర్? జిల్లాలో తాగునీటి సమస్యను పరిష్కరించామని.. ఇప్పుడు ఎక్కడు చూసినా జలకళే కనిపిస్తోందని తెలిపారు. మళ్లీ అధికారంలోకి వచ్చాక పింఛను రూ.5 వేలు చేస్తామని.. వెయ్యి గురుకులాలు ఉన్న రాష్ట్రం తెలంగాణ ఒక్కటేనని కేటీఆర్ వెల్లడించారు. బీఆర్?ఎస్? పాలనలో పల్లెలు బాగుపడుతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. గిరిజన తండాల్లో రోడ్లు వస్తున్నాయని... కరెంటు ఉంటోందని.. చదువుకుంటాననే పిల్లలకు రూ.20 లక్షలు ఇచ్చి విదేశాలకు పంపుతున్నామని చెప్పారు. ఇతర పార్టీలకు ఓటేస్తే రాష్ట్రం వెనక్కి పోతుందని.. అభివృద్ధి అంటే పాఠశాలలు, ఆస్పత్రులు, కాలువలకు పునాదులు తీయాలని చెప్పారు. ఏటా జాబ్? క్యాలెండర్? ప్రకటించి ఖాళీగా ఉన్న ఉద్యోగాలను.. టీఎస్?పీఎస్సీని ప్రక్షాళన చేసి మిగతా ఉద్యోగాలనూ భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. హైదరాబాద్?లో ప్రవల్లిక మృతిని కూడా ఆఖరికి రాజకీయం చేశారని మండిపడ్డారు. యువతి కుటుంబ సభ్యులు తన దగ్గరకు వచ్చారని.. న్యాయం చేయాలని కోరారన్నారు. తప్పకుండా ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

# బిఆర్ఎస్ గెలిస్తేనే అభివృద్ధి

(మొదటిపేజీ తరువాయి)

మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలుతుండే. బోరుకు రూ.2వేల లంచాలు.. ట్రాక్టర్లపై పెట్టుకొని పోవుడు. ఆ గోస ఎంత వెల్లదీసినమో తెలుసు. నేను కాపోడినే.. నేను రైతునే. ఇప్పుడు నేను కూడా వ్యవసాయం చేస్తున్నకాబట్టి రైతుల సమస్యలు. కావాలని రైతుల కోసం రైతుబంధు తెస్తే ఇవాళ.. తెలంగాణ, పాలమూరు రైతులు జరజర మొఖాలు తెల్లగైతున్నయి. అప్పుల బాధ తీర్సుకుంటు న్నరు. రూ.37వేలకోట్ల రుణాలు మాఫీ చేశాం అని వివరించారు. ఇంకో పదేళ్లు కష్టపడితే నా తెలంగాణ రైతు భారతదేశంలోనే గొప్ప రైతుగా మారే పరిస్థితి వస్తుంది. నిన్నగాక మొన్న కాంగ్రెస్ పార్టీ కర్నాటకలో గెలిచింది. ఆడ ఏం డైలాగులు కొట్టిన్రు. 20 గంటల కరెంటు ఇస్తమన్నరు. నిన్న కర్నాటక ముఖ్యమంత్రి ఐదుగంటలు ఇస్తం సగవెట్టుకొన్రి.. ఎవడి గొంగలివాడే అని. అది కూడా తెల్లందాక సగం.. పొద్దాక సగం.. ఇండ్ల పండాలా? బాయికాడ పండల్నా? అని ప్రజలను సీఎం కేసీఆర్ ప్రశ్నించగా.. 24 గంటల కరెంటు కావాలంటూ నినదించారు. రైతులకు ఎందుకుయ్యా.. కేసీఆర్ అనవసరంగా 24గంటలు కరెంటు ఇస్తుండు. మూడు గంటలు ఇస్తే సరిపోతదని రేవంత్ రెడ్డి అంటుండు. మూడు గంటలు సరిపోతుందా? 24 గంటల కరెంటు కావాలా? మూడు గంటల కరెంటు కావాలా?. కాంగ్రెస్‌గిట్ల వస్తే మళ్లీ కాటగలుపుతరు. భారతదేశం మొత్తంలో 24గంటల కరెంటు రైతాంగానికి ఇచ్చే ఏకైక రాష్ట్రం తెలంగాణ. ప్రధానికి కూడా చేతనైనత లేదు. పొరపాటున కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధుకు రాంరాం.. దళితబంధుకు జైభీమ్. కరెంటు కాటకలుస్తుంది. మళ్లీ మొదటికి వస్తుంది.. జాగ్రత్త అని మనవి చేస్తున్నా అంటూ హెచ్చరించారు. ఇప్పుడు వచ్చి మస్తు చెబుతరు. ఎలక్షన్లు కాబట్టి గోల్‌మాల్ తిప్పాలని అడ్డం పొడువు మాట్లాడుతరు. ఏది నిజమో.. ఏది కాదో ఆలోచించాలి. లక్ష్మారెడ్డి కోరిన కోరెలు నెరవేరుస్తాం. రెండు పోలీస్‌స్టేషన్లు కావాలని కోరాడు. ఎలక్షన్ల తెల్లారే జీవో జారీ చేస్తాం. ఉద్దండాపూర్ వాసులకు పరిహారం కూడా మంజూరు చేయిస్తాం అని అన్నారు. ఎన్నింటికో బాధపడ్డ, గోసపడ్డ తెలంగాణ.. ఆగమైన తెలంగాణ.. ఇప్పుడిప్పుడే కోలుకుంటుంది. లక్ష్మారెడ్డి కష్టపడే నాయకుడు. తొలిరోజు నుంచి ఉద్యమంలో ఉన్నడు. నేను రాజీనామా చేసిననాడు ఆయన రాజీనామా చేసిండు. ఉద్యమం ఆసాంతం నా వెంబడి ఉన్న నిఖార్సన నాయకుడు. లక్ష్మారెడ్డి మరోసారి బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించాలి' అని జడ్చర్ల ప్రజలకు పిలుపునిచ్చారు. ఇకపోతే తెలంగాణను మనకు ఎవరూ పుణ్యానికి ఇవ్వలేదు.. అనేక మందిని బలి తీసుకుని విద్యార్థులను చావగొట్టి, అనేక మందిని బాధపెట్టి, చివరకు నేను కూడా ఆమరణ దీక్ష పట్టి చావు నోట్లో తలకాయ పెడితే తప్ప తెలంగాణ రాలేదు అని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. ఎవడో ఇవ్వలేదు మనకు.. పుణ్యానికి ఇచ్చిపోలేదు మనకు తెలంగాణను అని కేసీఆర్ పేర్కొన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత కృష్ణా జలాల్లో మన హక్కు రావాలని పరిశోధన చేశామని కేసీఆర్ తెలిపారు. అంతకుముందు ఉన్న కాంగ్రెస్ ముఖ్యమంత్రులు, ఇక్కడున్న కాంగ్రెస్ దద్దమ్మ ఎమ్మెల్యేలు.. వారికి నోరు లేక, అడగలేక జూరాల నుంచి నీళ్లు తీసుకోమని ఇచ్చారు. జూరాల బెత్తడు ప్రాజెక్టు. దాంట్ల నీళ్లు ఉండేదే 9 టీఎంసీలు. మనం తీసుకునేది 2 టీఎంసీలు ఒక దినానికి. అలా తీసుకుంటే మూడు రోజులకు ఖతం అయిపోతది. మళ్లా నీళ్లు ఎక్కడ్నుంచి తీసుకోవాలి. మళ్లా ఒక్కసారి గోల్ మాల్ చేయడానికి ఆంధ్రా ముఖ్యమంత్రులు జూరాల నుంచి సోర్స్ అని పెట్టారు. నేను చెప్పిన దాన్ని ఎందుకు తీసుకుంటం.. నాకర్థం కాదు అని ప్రశ్నించాను. శ్రీశైలం వాని అయ్య జాగీరా..? దాంట్ల మన పైసలు లేవా..? బాజాప్తా శ్రీశైలం నుంచే తీసుకోవాలని చెప్పి.. నేను అధికారులందరికీ చెప్పి పాలమూరు ఎత్తిపోతల పథకం సోర్స్‌ను జూరాల నుంచి శ్రీశైలంకు మార్చాం. ఇప్పుడున్న కాంగ్రెస్ నేతలకు తెలివి లేదు. ఈ జిల్లాలో ఎట్ల పుట్టారో కూడా తెల్వదు. వాళ్లు మాట్లాడుతారు ఇప్పుడు కూడా.. జూరాల నుంచే తీసుకోవాల్సి ఉండే అని.. సిగ్గుపడాలి.. మీకు ఏమన్నా తెలివి ఉన్నదా..? జూరాలలో నీళ్లు ఎన్ని ఉన్నాయో తెలుసా.? ఎన్ని రోజులకు వస్తాయో తెలుసా..? అంటే ఆ రోజు భావదారిద్రమే.. ఉద్యమం చేస్తుంటే భావదారిద్రమే.. ఇవాళ కూడా అదే భావదారిద్రమే అని కేసీఆర్ నిప్పులు చెరిగారు. చిన్న పొరపాటు జరిగింది 1956లో. చాలా చిన్నపొరపాటు..

prajamantalau daily pages (19-10)_vijayatha pages (11-01) dummy pages 1,2 pages.qxd 10/19/2023 5:24 AM Page 3



# పలువురు ప్రముఖులకు పరీక్ష

- కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతల్లో ముఖ్యులు
- భట్టి విక్రమార్క, ఉత్తమ్, కోమటిరెడ్డిలకు గట్టి పోటీ





హైదరాబాద్,అక్టోబర్18 : పలువురు ప్రముఖులకు ఈ ఎన్నికలు పరీక్ష కాబోతున్నాయి. ఇందులో కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతలు ఉన్నారు. వీరిలో ఉత్తమ్ కుమార్ రెడ్డి,. బట్టి విక్రమార్క, కడియం శ్రీహరి, రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి లాంటి నేతలు ఉన్నారు. కెటిఆర్,హరీష్ రావుఉల కూడా పోటీలో ఉన్నా వారిద్దరూ విజయంపై ధీమాగా ఉన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ పీసీసీ చీఫ్ ఉత్తమ్ కుమార్ డబుల్ హ్యాట్రిక్ కన్నేస్తే, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క నాలుగోసారి విజయం సాధించేం దుకు వ్యూహాలు సిద్ధం చేసుకుంటున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రెండు స్థానాలకు అభ్యర్థులను కాంగ్రెస్ ప్రకటించింది. మధిర నియోజకవర్గంలో కాంగ్రెస్ తరపున సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, బీఆర్ఎస్ తరపున లింగాల కమల్‌రాజ్ పోటీ పడుతున్నారు. 2009, 2014, 2018 ఎన్నికల్లో గెలుపొందారు. నాలుగోసారి అదే నియోజకవర్గం నుంచి మల్లు భట్టి విక్రమార్క బరిలోకి దిగారు. భద్రాచలం నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే పొదెం వీరయ్య హస్తం పార్టీ నుంచి, తెల్లం వెంకట్రావు బీఆర్ఎస్ తరపున బరిలోకి దిగుతున్నారు. పొదెం వీరయ్య 1999, 2004 ములుగు నుంచి, 2018లో కాంగ్రెస్ తరపున గెలుపొందారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 7 సీట్లకు కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించింది. నల్గొండలో కాంగ్రెస్ నుంచి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ నుంచి కంచర్ల భూపాల్‌రెడ్డి ఢీ కొట్టబోతున్నారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి 1999, 2004, 2014 ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయాలు సాధించారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చెందినా...పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపొందారు. నకిరేకల్ స్థానంలో కాంగ్రెస్ నుంచి వేముల వీరేశం, బీఆర్ఎస్ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే గ్యాదరి కిశోర్ పోటీ చేస్తున్నారు. 2014, 2018 ఎన్నికల్లో గ్యాదరి కిశోర్ గెలుపొందారు. ఆలేరు నియోజకవర్గంలో హస్తం పార్టీ నుంచి బీర్ల ఐలయ్య, అధికార పార్టీ తరపున గొంగిడి సునీత బరిలోకి దిగుతున్నారు. గొంగిడి సునీతారెడ్డి 2014, 2018 ఎన్నికల్లో గెలుపొందారు. హుజూర్ నగర్‌లో ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డిని సిట్టింగ్ ఎమ్మెల్యే సైదిరెడ్డి బీఆర్ఎస్ తరపున ఢీకొట్టబోతున్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి వైఎస్ కేబినెట్‌లో గృహ నిర్మాణ శాఖ మంత్రిగా పని చేశారు. 1999, 2004 కోదాడ నుంచి, హుజూర్ నగర్ నుంచి 2009, 2014, 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున గెలిచారు. ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. నాగార్జున సాగర్ నుంచి మాజీ మంత్రి జానారెడ్డి కుమారుడు కుందూరు జయవీర్ కాంగ్రెస్ నుంచి, సిట్టింగ్ ఎమ్మెల్యే నోముల భరత్ బీఆర్ఎస్ నుంచి పోటీ చేస్తున్నారు. జానారెడ్డి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఇద్దరు కొడుకులు దరఖాస్తు చేసుకున్నా, జైవీర్ కు మాత్రమే కాంగ్రెస్ సీటు కేటాయించింది. కోదాడ స్థానంలో కాంగ్రెస్ తరపున పద్మావతి రెడ్డి, బీఆర్ఎస్ నుంచి బొల్లం మల్లయ్య యాదవ్ తలపడుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో స్టేషన్ ఘన్‌పూర్ కాంగ్రెస్ నుంచి సింగాపురం ఇందిర, బీఆర్ఎస్ నుంచి మాజీ మంత్రి కడియం శ్రీహరి తలపడుత్నారు. నర్సంపేట స్థానంలో దొంతి మాధవ్‌రెడ్డి కాంగ్రెస్ నుంచి, పెద్ది సుదర్శన్‌రెడ్డి బీఆర్ఎస్ నుంచి పోటీ చేస్తున్నారు. భూపాలపల్లిలో కాంగ్రెస్ నుంచి గండ్ర సత్యనారాయణ రావు, అధికార పార్టీ నుంచి గండ్ర వెంకటరమణారెడ్డి బరిలోకి దిగారు. 2009లో జరిగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీ చేసిన గండ్ర, బీఆర్ఎస్ అభ్యర్థి సిరికొండ మధుసూదనాచారి పై గెలుపొందాడు. 2014లో ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసి సిరికొండ మధుసూదనాచారి చేతిలో 7,216 ఓట్ల తేడాతో ఓడిపోయాడు.

2018లో జరిగిన తెలంగాణ ముందస్తు ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీ చేసిన మధుసూదనాచారిపై గెలుపొందాడు. ఆ తర్వాత బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నాడు. ములుగులో కాంగ్రెస్ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే సీతక్క, బీఆర్ఎస్ నుంచి నాగజ్యోతి పోటీ చేస్తున్నారు. 2009, 2018 ఎన్నికల్లో అనుసూయ గెలుపొందారు.

## ఉచిత విద్యుత్‌పై కెసిఆర్ దుష్ప్రచారం

### కాంగ్రెస్ నేత కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆగ్రహం

జనగామ,అక్టోబర్18 : విద్యుత్ ఉత్పత్తి కోసం బీఆర్ఎస్ సర్కార్ చేసిన అప్పులు రాష్ట్ర ప్రజలకు భారంగా మారాయని జనగామ కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాపరెడ్డి మండిపడ్డారు. ఉచిత విద్యుత్తు ప్రవేశపెట్టిందే కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కరెంటు మాయం అవుతుందన్న సీఎం కేసీఆర్ వ్యాఖ్యలపై ఆయన మండిపడ్డారు. ఎన్నికల్లో మూటలతో రాజకీయం చేసే సంస్కృతి బీఆర్ఎస్ తో మొదలైందని విమర్శించారు. పథకాలతో గెలవాల్సింది పోయి కేసీఆర్ విచ్చలవిడిగా డబ్బు పంపిణీ చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్‌ను విమర్శించే అర్హత కేసీఆర్‌కు లేదని మండిపడ్డారు. తమ మేనిఫెస్టోను ప్రజలు విశ్వసిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మూటలు, మాటల గారడీతో సీఎం కేసీఆర్ రాజకీయం చేస్తున్నారని విమర్శించారు.

## రోడ్డు ప్రమాదంలో దంపతుల మృతి

### మరో నలుగురికి గాయాలు

మెదక్,అక్టోబర్18 : జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పండుగను సంబురంగా జరుపుకోవాలని ఆశించిన ఆ జంటకు విషాదమే మిగిలింది. పండుగ షాపింగ్ చేసి తిరుగు ప్రయాణ మవుతుండగా మృత్యువు వారిని కబలించింది. కారు బోల్తా పడటంతో దంపతులు మృతి చెందారు. ఈ విషాదకర సంఘటన మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలం గడిపెద్దపూర్ గ్రామ శివారులోని జాతీయరహదరి-161 పై తెల్లవారు జామున చోటు చేసుకుంది. కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం బోలక్ పల్లికి చెందిన నారాయణ (60), దేవమణి (57) అనే దంపతులు దసరా షాపింగ్ చేసుకొని హైదరాబాద్ నుంచి బోధన్ వెళ్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను సంగారెడ్డి లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స అందిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఉప్పల్‌లో కాంగ్రెస్‌కు భారీ షాక్

### ఉప్పల్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి ఆ పార్టీకి గుడ్‌బై

హైదరాబాద్,అక్టోబర్18 :ఉప్పల్‌లో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగలింది. ఉప్పల్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత, ఉప్పల్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి ఆ పార్టీకి గుడ్‌బై చెప్పారు. తనకు గౌరవంలేని కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరాలని లక్ష్మారెడ్డి నిర్ణయించుకున్నారు. ఈ మేరకు ఆయన ప్రగతి భవన్‌కు వెళ్లి బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్‌ను కలుసుకున్నారు. సీఎంతో భేటీ అనంతరం మేడ్చల్ సభలో ఆయన బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. సీఎం కేసీఆర్ సమక్షంలో ఆయన చేతులు మీదుగా రాగిడి లక్ష్మారెడ్డి బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. ఇటీవలే జనగామకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత పొన్నాల లక్ష్మయ్య కూడా బీఆర్ఎస్ పార్టీలో చేరిన సంగతి తెలిసిందే.

## 418 గంజాయి మొక్కలు స్వాధీనం

కుమ్రం భీం ఆసిఫాబాద్,అక్టోబర్18 : గంజాయి సాగుపై అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఎక్కడికక్కడ తనిఖీలు చేస్తూ గంజాయి కట్టడికి పక్కాగా చర్యలు తీసుకుంటున్నారు. తాజాగా బుస్సిమెట్ట క్యాంప్ గ్రామంలో 418 గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. జిల్లాలోని జైనూరు మండలం బుస్సిమెట్ట క్యాంప్ గ్రామంలో ముగ్గురు రైతులు తమ వ్యవసాయ పొలంటో గంజాయి మొక్కలు పెంతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు దాడుడు నిర్వహించారు. 418 భారీ గంజాయి మొక్కలను పోలీసు అధికారులు స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలో ఎక్కడైనా, ఎవరైనా గంజాయి, గుట్కా, ఇతర మత్తు పదార్థాలను విక్రయిస్తే, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత గంజాయి, మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దని, భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు.

## సిఎం కెసిఆర్‌పై రిలీజైన పాటను ఆవిష్కరించిన ఎంపి సంతోష్‌కుమార్

హైదరాబాద్,అక్టోబర్18 : తెలంగాణ సీఎం కేసీఆర్‌పై రిలీజైన కొత్త సాంగ్ కేక పుట్టిస్తోంది. ఉక్కు గుండెనొక్కసారన్న తాకాలని ఉన్నదే.. ఆ బక్కపల్చని పెయ్యిని హత్తుకోవాలని ఉన్నదే అన్న పాటను ఎంపీ సంతోష కుమార్ రిలీజ్ చేశారు. ఆ సాంగ్ చాలా థ్రిల్లింగ్‌గా ఉన్నట్లు ఎంపీ సంతోష్ తన సోషల్ మీడియా అకౌంట్‌లో తెలిపారు. ఆ పాటకు చెందిన వీడియోను కూడా ఆయన పోస్టు చేశారు. మైమరింపచేస్తున్న ఆ విజువల్ సాంగ్ తో లెజండరీ నాయకుడు సీఎం కేసీఆర్‌కు నివాళి అర్పించడం థ్రిల్లింగ్ ఉందని ఎంపీ సంతోష్ అన్నారు. మనసుకు హత్తుకునే రీతిలో ఈ పాటను మాట్ల తిరుపతి రాశారని, ఈ సాంగ్ వింటే గూజ్‌బంప్స్ తప్పవని ఆయన అన్నారు. ఇది కేవలం మ్యూజిక్ మాత్రమే కాదు, ఇది వారసత్వ జర్నీ అని ఆయన తన సోషల్ మీడియా అకౌంట్‌లో కామెంట్ చేశారు. ఆ మాస్టర్‌పీస్ పాటను మీరూ విని ఆనందించండి.

## కెసిఆర్ కుటుంబంపై విమర్శలు చేస్తే ఊరుకోం

### ఎఫ్డీసీ ఛైర్మన్ అనిల్ కూర్మాచలం

నిజామాబాద్,అక్టోబర్18 : ఎంపీ అరవింద్ కుమార్ హద్దు మీరి ప్రవర్తిస్తున్నారని, ముఖ్యమంత్రి కేసీఆర్ పైన, మంత్రి కేటీఆర్ పైన, ఎమ్మెల్సీ కవితపైన వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని ఎఫ్డీసీ ఛైర్మన్ అనిల్ కూర్మాచలం మండిపడ్డారు. ఎమ్మెల్యే కవితపై ఎంపీ అర్వింద్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. ఎంపీగా గెలిచి నాలుగు సంవత్సరాల నుంచి నిజామాబాద్ ప్రజలకు అర్వింద్ చేసిందేమి లేదని, కానీ రోజురోజుకి కేసీఆర్ కుటుంబంపై ఇష్టానుసారంగా వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని అనిల్ కూర్మాచలం ఆరోపించారు. ఇటీవల ప్రజల కోసం తీసుకొచ్చిన భీమా పథకాన్ని విమర్శిస్తూ కేసీఆర్ కుటుంబ సభ్యులు చావాలనడం దారుణమన్నారు. ఇది అర్వింద్‌లోని ఉన్మాదాన్ని తెలియజేస్తుందని విమర్శించారు. ఇలాగే ప్రవర్తిస్తే రానున్న రోజుల్లో ప్రజలు చెప్పులతో సమాధానం చెప్తారని హెచ్చరించారు.

## ఎన్నికల్లో బిఆర్‌ఎస్‌దే విజయం

### మూడోసారి హ్యాట్రిక్ సిఎంగా కెసిఆర్ అవ్వటం ఖాయం

### సొంత గ్రామం నుంచి ప్రచారం ప్రారంభించిన ఇంద్రకరణ్‌రెడ్డి



నిర్మల్,అక్టోబర్18 : మూడోసారి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావటం ఖాయమని, ప్రజా ఆశీర్వాదంతో హ్యాట్రిక్ సాధిస్తానని అటవీ, పర్యావరణ, శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. నిర్మల్ రూరల్ మండలం ఎల్లపల్లిలో దుర్గామాత మండపం, అంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కుటుంబ పెద్దల ఆశీర్వాదం తీసుకున్నారు. సొంత గ్రా మంనుంచి మంత్రి ఎన్నికల శంఖారావం పూరించారు. అంతకుముందు కుమ్రంభీం, డా.బీఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..సీఎం కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే పార్టీ విజయానికి సోపానాలని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న పనులను వివరించి భవిష్యత్తులో మరింత అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలని ప్రజల ముందుకు వెళ్తున్నామని అన్నారు. ఈ తొమ్మిదేండ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, బీఆర్ఎస్ మేనిపెస్టోను వివరిస్తూ ఓట్లు అడుగుతామని వివరించారు. ఎన్నడూలేని విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మల్ నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందని తెలిపారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సమ స్యలు పరిష్కరించగలిగామన్నారు. నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి కండ్ల ముందే కనబడుతు న్నదని, అభివృద్ధి ఫలాలు పొందుతున్న.. నిర్మల్ ప్రజలు ఆశీర్వాదిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పెద్దపల్లి, గద్వాల్‌లలో కాంగ్రెస్ పార్టీకి షాక్

గద్వాల-జోగులాంబ జిల్లా కేంద్ర కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జెండాలు, ఫ్లెక్సీలు తగలబెట్టారు. గద్వాల్ డీసీసీ అధ్యక్షుడు పటేల్ ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడారు. పెద్దపల్లి కాంగ్రెస్ నేతలు సత్యనారాయణ రెడ్డి, వేముల రామ్మూర్తి తదితరులు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిపై ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని తన సొంత జేబు సంస్థగా మార్చుకున్నాడని, పర్సనల్ ఏజెండాతో వచ్చి పార్టీని ఆగం చేస్తున్నడని ఆరోపించారు. తనకు అనుకూలంగా సర్వేలు చేయించుకుంటున్నదని అన్నారు. రేవంత్ రెడ్డి రాసిచ్చిన స్క్రిప్ట్ రాహుల్ గాంధీ చదువతడని, ఆయన మాటలను తెలంగాణ ప్రజలు నమ్మరని స్పష్టం చేశారు. మరోవైపు, అసిఫాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ నేత శ్యామ్ నాయక్.. తానే అభ్యర్థినంటూ చేసుకుంటున్న ప్రచారం తీరుపై స్థానికులు నిరసన తెలుపుతున్నారు.

## కెసిఆర్ నిరంకుశాన్ని నిలువరిద్దాం

- బిఆర్ఎస్‌ను బొందపెట్టేది యువతే
- కాంగ్రెస్ నేత షబ్బీర్ అలీ



కామారెడ్డి,అక్టోబర్18 : తెలంగాణలో నిరంకుశ పాలన చేస్తున్న కెసిఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని కాంగ్రెస్ నేత, మాజీమంత్రి షబ్బీర్ అలీ పిలుపునిచ్చారు. నిరుద్యోగులను మోసం చేసిన బిఆర్ఎస్‌ను బొందపెట్టాలన్నారు. కెసిఆర్‌కు ఓటమి భయం పట్టుకుందని, అందుకే ఎక్కడికి వెళ్లినా కాంగ్రెస్ గురించే మాట్లాడుతున్నారని అన్నారు. నిరుద్యోగులు తలుచుకుంటే ఇందిరమ్మ రాజ్యం వస్తుందని అన్నారు. గత ఉపఎన్నికలను దేశ ప్రజలంతా చూశారని, అక్కడ వందల కోట్ల రూపాయలు ఖర్చు చేశారని ఆరోపించారు. మునుగోడు నియోజకవర్గ పరిధిలోని వైన్స్ దుకాణాల్లో ప్రతి నెల రూ.60 కోట్ల మద్యం విక్రయాలు జరిగేవని, కానీ మునుగోడు ఉప ఎన్నిక సమయంలో 20 రోజుల్లోనే రూ.300 కోట్ల విక్రయాలు జరిగాయని ఆరోపించారు. మునుగోడులో కాంగ్రెస్ మందు పంచలేదు, పైసలూ ఇవ్వలేదన్నారు. అందుకే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో డబ్బులు పంచకుండా, మద్యం పోయకుండా ముందుకు సాగుదామని పిసిసి చీఫ్ చేసిన సవాల్‌కు బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పందించలేదన్నారు. ఈ తొమ్మిదిన్నరేళ్ల కాలంలో బీఆర్ఎస్ ఇచ్చిన హామీలు నెరవేర్చిందా అన్నది నిరుద్యోగులు ఆలోచించాలన్నారు. కేసీఆర్ మాయ చేసి ఎన్నికల్లో నెగ్గాలని చూస్తున్నారన్నారు. కేసీఆర్ నమ్ముకున్నది ప్రజలను కాదని మద్యాన్ని, డబ్బును నమ్ముకు న్నారన్నారు. నిరుద్యోగులే కథానాయకులై, మీరు కదనరంగంలోకి దిగి, ఇందిరమ్మ రాజ్యం తీసుకు రావాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగేనే ఇచ్చిన హామీ మేరకు ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేసే బాధ్యత కాంగ్రెస్ తీసుకుంటుందన్నారు. రాజకీయ పార్టీలు వైఫల్యం చెందినప్పుడు ఓయు, కేయు విద్యార్థులు రంగంలోకి దిగితేనే తెలంగాణ వచ్చిందన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు తమ శక్తిని తక్కువగా అంచనా వేయవద్దన్నారు.

## కీలకంగా మారిన కామారెడ్డి నియోజకవర్గం

కామారెడ్డి,అక్టోబర్18 : తెలంగాణ రాజకీయాల్లో కామారెడ్డి సెంటర్ పాయింట్‌గా మారింది. ఇక్కడి నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా కేసీఆర్ బరిలోకి దిగడమే ఇందుకు కారణం. బీబీపేట మండలంలోని కోనాపూర్ కేసీఆర్ అమ్మ వాళ్ళ ఊరు. తల్లిదండ్రులు వెంకటమ్మ - రాఘవరావులు కోనాపూర్ నుంచి చింతమడకకు వలస వెళ్లారు. ప్రస్తుతం కామారెడ్డి తమ నియోజకవర్గమే అని చెప్పుకుంటూ కేసీఆర్ బరిలోకి దిగుతున్నారు. ఇక్కడ మొత్తం ఓటర్లు 2,27,867 కాగా మహిళలు 1,17,783, పురుషులు 1,10,056, ట్రాన్స్ జెండర్లు 28 ఓట్లు ఉన్నాయి. నియోజకవర్గంలో ముదిరాజ్‌ల సంఖ్య ఎక్కువగా ఉంది. సుమారుగా 31,000 మంది ముదిరాజ్‌లు ఉన్నారు. మైనారిటీలు 28,000, మున్నూరు కాపులు 16,000 మంది ఉన్నారు. కాగా.. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 30న జరుగనున్నాయి. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. బీఆర్ఎస్ అభ్యర్థుల జాబిత బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటికే ప్రకటించారు. ఆయా ప్రాంతాల్లో అభ్యర్థులు తమ ప్రచారాన్ని కూడా షురూ చేసేశారు. ఈసారి కేసీఆర్ రెండు చోట్ల బరిలోకి దిగనున్నారు. గజ్వేల్‌తో పాటు కామారెడ్డిలో కూడా కేసీఆర్ పోటీ చేస్తున్నారు. నవంబర్ 30న ఎన్నికలు జరుగనుండగా.. డిసెంబర్ 3న ఫలితాలు వెలువడనున్నాయి. ఈ ఎన్నికల్లో హ్యాట్రిక్ ఖాయమని బీఆర్ఎస్ అంటుండగా.. అధికారం మాదే అంటూ కాంగ్రెస్ ధీమా వ్యక్తం చేస్తోంది.

## ఎన్నికల టైంకే ప్రజలు గుర్తుకొస్తారు

- ఎన్నికల టైంకే ప్రజలు గుర్తుకొస్తారు
- బిజెపి, కాంగ్రెస్‌కు అభివృద్ధి అంటే నిర్వచనం కూడా తెలియదు
- బిజెపి, కాంగ్రెస్‌కు ఓట్లు వేసే పరిస్థితిలో తెలంగాణ సమాజం లేదు
- సిఎం కెసిఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ దూసుకెళ్తుంది : కల్వకుంట్ల కవిత



నిజామాబాద్,అక్టోబర్18 : బిజెపి, కాంగ్రెస్ నాయకులకు అభివృద్ధి అంటే కనీసం నిర్వచనం కూడా తెలియని, కాంగ్రెస్, బీజేపీల నేతలకు ఎన్నికల టైమ్‌లో వచ్చి ఓట్ల కోసం మాయమాటలు చెప్పడం అలవాటుగా మారిందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శి ంచారు. తెలంగాణ ప్రజలు రాజకీయంగా చాలా చైతన్యం కలిగి ఉన్నార ని, కల్లబొల్లి మాటలు నమ్మి ఓట్లేసే పరిస్థితిలో తెలంగాణ సమాజం లేదని ఆమె చెప్పారు. బుధవారం ఉదయం నిజామాబాద్ జిల్లా బోధన్ పర్యటనలో కవిత మాట్లాడారు. రాహుల్ గాంధీ ఇప్పుడు బీసీ జనగణన గురించి మాట్లాడుతున్నారని, కానీ సంక్షేమంలో బీసీలకు పెద్దపీట వేసిందే కేసీఆర్ అనే సంగతి గుర్తించుకోవాలని కవిత హితవుపలికారు. రాష్ట్రం వచ్చినంక ప్రభుత్వం చెరుకు రైతులను అన్ని విధాలుగా ఆదుకున్నదని, రైతులను కళ్లల్లో పెట్టుకుని కాపాడుకునే నైజం కేసీఆర్‌ది అయితే, ఆ రైతులపై రాజకీయాలు చేసే నైజం రాహుల్‌గాంధీది అని కవిత విమర్శించారు. ఎన్నికలప్పుడే వచ్చి మాయ మాటలు చెప్పే వాళ్లను నమ్మాలో లేదంటే ఎల్లప్పుడూ వెంట ఉండి పనిచేసే వాళ్లను నమ్మాలో ప్రజలే ఆలోచించుకోవాలని ఎమ్మెల్సీ కవిత సూచించారు. ముఖ్యమంత్రిని మార్చాలనుకున్నప్పుడల్లా మత కల్లోలాలు రెచ్చగొట్టిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని విమర్శిం చారు. ఇప్పుడు హిందూ ముస్లింలు కలిసిమెలిసి మ త సామరస్యంతో పం డుగలు చేసుకుంటున్నా రనిచెప్పారు. 65ఏండ్లు అధికారంలో ఉన్న కాం గ్రెస్ పార్టీ ఇక్కడి ప్రజలకు మంచి నీళ్లగానీ, సాగు నీళ్లగానీ, మంచి విద్యగానీ, మంచి వైద్యంగానీ ఎం దుకు ఇవ్వలేకపోయిందో రాహుల్‌గాంధీ చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. నిజా మాబాద్ జిల్లాలో 2014కు ముందు ఒక్కటే బీసీ హాస్టల్ ఉండేదని, ఇప్పుడు కేసీఆర్ పాలనలో బీసీ హాస్టల్‌ల సంఖ్య 15కు పెరిగిం దని కవిత చెప్పారు. బీసీ బిడ్డలను విదేశాలకు పంపి చదివిస్తున్న ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వ మని, ఇది బీసీ సాధికారత అవునో కాదో..? రాహుల్ గాంధీయే చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీని చంద్రబాబు ప్రైవేటు పరం చేసినప్పుడు ఇక్కడి కాంగ్రెస్ నేతలు ఎం దుకు నోరు మెదపలేదో రాహుల్‌గాంధీ చెప్పాలన్నారు. పార్లమెంట్ సాక్షి గా ప్రధాని మోదీ తెలంగాణపై అక్కసు వెళ్లగక్కుతుంటే రాహుల్ గాంధీ గానీ, సోనియాగాంధీగానీ ఎందుకు అడ్డుకునే ప్రయత్నం చేయలేదని ఆమె ప్రశ్నించారు. ఇవాళ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏదీ చేస్తే అది దేశమ ంతా అనుసరించే పరిస్థితి ఉన్నదని, ఇప్పటికే తెలంగాణ సర్కారు చేసిన ఎన్నో కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు దేశానికి మార్గదర్శనంగా మారా యని కవిత చెప్పారు. నిజామాబాద్ పర్యటనకు వస్తున్న రాహుల్ కి స్వా గతం పలుకుతున్నామని, ఆయన మా అంకాపూర్ చికెన్ రుచి చూ డాలని, అంకాపూర్ చికెన్ భారతదేశంలో చాలా పాపులర్ అని కవిత వ్యాఖ్యానించారు.

## కొనసాగుతున్న వలసలు

### హరీశ్‌రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ కండువా కప్పుకున్న కాంగ్రెస్ జెడ్పిటిసి


హైదరాబాద్,అక్టోబర్18 : సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌లోకి చేరికలు కొనసాగుతున్నాయి. ఝరాసంగం కాం గ్రెస్ జడ్పీటీసీ సభ్యురాలు వినీల, నరేశ్ దంపతులు మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలో కి ఆహ్వానించారు. జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు వినీల నరేశ్ దంపతులను పార్టీలోకి సాదరంగా ఆహ్వానిం చారు. పా ర్టీ మరింత బలో పేతం అవుతుందని ఎమ్మెల్యే అన్నారు. వినీల నరేశ్ దంపతులతో పాటు మరి కొంతమంది కాంగ్రెస్ నాయకులు కూడా బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

## కెసిఆర్ సర్కార్‌పై సింగరేణి కార్మికుల ఆగ్రహం

భద్రాచలం, అక్టోబర్18 : కేసీఆర్ సర్కార్ తీరుపై సింగరేణి కార్మికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల కోడ్ పేరుతో లాభాల్లో బోనస్ చెల్లింపు నిలుపుదలపై కార్మికులు ఆందోళన బాట పట్టారు. ఎన్నికల కోడ్ లెటర్‌ను బహిర్గతం చేయాలని బీఎంఎస్ డిమాండ్ చేస్తోంది. ఛత్తీస్‌ఘడ్‌లో బొగ్గు గని కార్మికులకు లేని నిబంధనలు సింగరేణిలో ఎందుకు అని బీఎంఎస్ జాతీయ కార్యదర్శి మాధవ్ నాయక్ ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ పెద్దల డైరక్షన్‌లో సింగరేణి యాజమాన్యం పనిచేస్తోందని విరుచుకుపడ్డారు. సింగరేణి ఆర్థిక సంక్షోభంలో ఉందనడానికి లాభాల్లో వాటా బోనస్ చెల్లించకపోవడమే నిదర్శనమన్నారు. సింగరేణికి తెలంగాణ ప్రభుత్వం రూ.24 వేల 761 కోట్లు బకాయిపడిందని చెప్పు కొచ్చారు. సింగరేణిని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టి కార్మికుల కుటుంబాల్లో కేసీఆర్ సర్కార్ అశాంతి రేపిందని మండిపడ్డారు.

## రేవంత్ చెంతకు టిడిపి పాత నేతలు

- టిక్కెట్లు ఇస్తానని హామీ.. రేవంత్‌పై కాంగ్రెస్ సీనియర్ల ఆగ్రహం
- టిక్కెట్ల విషయంలో కొలిక్కిరాని పంచాయితీ..?



హైదరాబాద్,అక్టోబర్18 : ఏండ్ల తరబడి కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న వాళ్లను పొగపెట్టి గొడుతున్న పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి.. రాష్ట్రంలో నామరూపాలు లేకుండాపోయిన టీడీపీ పాత నేతలను ఏరికోరి పార్టీలో చేర్చుకుంటున్నారంటూ సీనియర్ నేతలు మండిపడుతున్నారు. ఒకప్పుడు టీడీపీలోనే ఉన్న రేవంత్ ఆ తరువాత కాంగ్రెస్‌లోకి జంప్ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు తన పాత మిత్రులను ఒక్కొక్కరిని కాంగ్రెస్‌లో చేర్చడం ద్వారా తన వర్గాన్ని పెంచుకుంటున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. టీడీపీ మాజీ నేత, మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు, మాజీ మంత్రులు మండవ వెంకటేశ్వరరావు, తుమ్మల నాగేశ్వరరావు, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, సీతాదయాకర్‌రెడ్డి తదితర నేతలను కాంగ్రెస్‌లోకి రావాలని ఆహ్వానిస్తూ వారి ఇండ్ల చుట్టూ రేవంత్ తిరగడాన్ని కాంగ్రెస్ నేతలు ఎత్తిచూపుతున్నారు.. మండవ వెంకటేశ్వరరావుకు నిజామాబాద్ రూరల్ నుంచి పోటీకి అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చినట్టు సమాచారం. దీంతో ఈ స్థానం నుంచి టికెట్ ఆశిస్తున్న మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ భూపతిరెడ్డి పీసీసీ అధ్యక్షునిపై మండిపడుతున్నారు. రేవూరి ప్రకాశ్‌రెడ్డికి పాలకుర్తి టికెట్‌పై హామీ ఇవ్వడంతో ఆయన కూడా పార్టీలో చేరేందుకు సిద్ధమయ్యారు. ఈ స్థానాన్ని ఆశిస్తున్న కొండా మురళి రేవంత్ తీరును తూర్పారబడుతు న్నారు. రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఇప్పటికే నర్సంపేట నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేయడం కోసం కొద్దిరోజులుగా గ్రౌండ్ వర్క్ చేసుకుంటున్నారు.

prajamantalau daily pages (19-10)_vijayatha pages (11-01) dummy pages 1,2 pages.qxd 10/19/2023 5:24 AM Page 4



# ఐదు రాష్ట్రాల ఎన్నికలు కాంగ్రెస్, బిజెపి పార్టీలలకు పరీక్ష !

అయిదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలు అటు కాంగ్రెస్, ఇటు బిజెపికి కూడా ప్రతిష్టాత్మకం కానున్నాయి. ఈ రెండు పార్టీల భవిష్యత్‌కు ఈ ఎన్నికలు ఓ లిట్మస్ టెస్ట్ లాంటివి. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజల్లో మంచి మార్కులు కొట్టేసి అధికారంలోకి రావడానికి ఈ ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు దోహదపడతాయ నడంలో సందేహం లేదు. మోడీ తొమ్మిదిన్నరేళ్ల పాలనకు..గతంలో కాంగ్రెస్ పదేళ్ల పాలనకు బేరీజు వేసుకునే విధంగా ఇవి ఉండబోతున్నాయి. అయితే ప్రధానంగా ఇప్పుడున్న మోడీ ప్రభుత్వ పనితీరునే ప్రజలు అంచనా వేస్తారు. ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాలక పార్టీల పాలనా తీరును కూడా ప్రజలు గమనిస్తు న్నారు. రాజస్థాన్‌లో అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు చెలరేగుతున్నాయి. అక్కడ కాంగ్రెస్‌కు గడ్డు పరిస్థితులు తప్పవన్న సంకేతాలు అప్పుడే మొదలయ్యాయి. ఇక మధ్యప్రదేశ్‌లోనూ బిజెపికి పెద్దగా మార్కులు పడడం లేదు. ఛత్తీస్‌ఘడ్‌లో అటుఇటుగా పరిస్థితి ఉంది. తెలంగాణలో కెసిఆర్ కుటుంబ పాలన, నియంతృత్వ పోకడలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. పదేళ్లుగా అధికారంలో ఉండడం కూడా కొంత వ్యతిరేకత కనిపిస్తోంది. అయితే కాంగ్రెస్ తీరు అంతకన్నా దరిద్రంగా ఉంటుందన్న భావనా ఉంది. ఈ క్రమంలో అటు ప్రాంతీయ పార్టీలకు, ఇటు జాతీయ పార్టీలకు కూడా ఈ ఎన్నికలు విషమ పరీక్షగానే చూడాలి. నవంబరు ఏడున మొదలై డిసెంబరు 3న ఫలితాల ప్రకటనతో ముగిసే ఈ ఎన్నికల ద్వారా ఎవరి భవిష్యత్ ఏంటన్నది తేలనుంది. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో సరళి ఎలా ఉండబోతుందో అన్న సంకేతాలను ఇవ్వనుంది. దీనికోసం దేశమంతా ఇప్పటినుంచే ఎదురుచూస్తున్నది. ఎప్రిల్ లేదా మేలో పార్లమెంటు ఎన్నికలు కూడా జరగాల్సి ఉన్నాయి. శాసనసభల, లోక్‌సభ ఎన్నికల ఫలితాలు ఒకే విధంగా వుండక పోయినా ఓటర్ల సరళి, పార్టీల పోకడలు అర్థం చేసుకోవడానికి ఉపయోగపడతాయి. ఈ అయిదు రాష్ట్రాల్లో కీలకమైన మూడు హిందీ రాష్ట్రాలతో పాటు దక్షిణాదిన తెలంగాణలో కాంగ్రెస్ పరిస్థితి ఏంటన్నది కూడా తెలియనుంది. కాంగ్రెస్ బిజెపిలు మూడుచోట్ల , బిఆర్ఎస్ కాంగ్రెస్ ఒక చోట తలపడుతున్నాయి గనక దేశంలో కూడా ఈ ఫలితాలపై ఆసక్తి ఉంటుంది. మధ్యప్రదేశ్, రాజస్థాన్ రెండు చోట్ల బిజెపి, కాంగ్రెస్ లు అధికరాంలో ఉన్నాయి. మోడీ సర్కారు ఏకపక్ష పోకడలపై పరధానంగా ప్రచారం చేస్తున్నారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్‌లో మళ్లీ అధికారం కోసం బిజెపి ఎత్తులు వేస్తోంది. గతంలో ఈ మూడు రాష్ట్రాల్లో మూడూ కాంగ్రెసే గెలిచింది. ఒక్క మధ్యప్రదేశ్‌లో మాత్రం ఫిరాయింపులతో బిజెపి గద్దెనెక్కింది. రాజస్థాన్ లో అశోక్ గెహ్లాట్ ,చత్తీస్‌గఢ్‌లో భూపేష్ బాఘేల్ ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా కొనసాగుతు న్నారు. తెలంగాణ ఎన్నికల్లో తమదే విజయం అని డాంబికాలు పలికినా,చాలా హడావుడి చేసిన బిజెపికి మునుగోడు దెబ్బ కొట్టింది. అయితే మారిన సమీకరణల్లో బిఆర్ఎస్ అధినేత ముఖ్యమంత్రి కెసిఆర్ తర్వాత కాలంలో బిజెపితో లోపాయకారిగా ఒప్పందం చేసుకున్నారన్న ప్రచారం సాగింది. కవిత లిక్కర్ కేసు నీరుగార్చడం, బండి సంజయ్‌ను తొలగించడం వంటివి ఈ వాదనకు బలం చేకూర్చాయి. విపక్షాల కూటమి ఇండియా కూడా కెసిఆర్‌ను దూరం పెట్టడం అనుమానాలకు బలం చేకూర్చింది. కవితపై ఢిల్లీ లిక్కర్ కేసులో నవంబర్ వరకూ ఊరట లభించింది. ఇప్పటికీ కెటిఆర్, హరీశ్‌రావు వంటివారు బిజెపిపై నిప్పులు కక్కుతున్నా అవన్నీ పైకి కనిపించేవేనని సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. మోడీ నిజామాబాద్ సభలో కెసిఆర్ ఒక దశలో ఎన్‌డిఎలోకి వస్తానని అనుమతి కోరితే తాను తిరస్కరించానని చెప్పారు. దాన్ని ఖండిస్తూ వారి నాయకుడు ఎంపి లక్ష్మణ్ తమ దగ్గరకు వచ్చినట్టు కెటిఆర్ చెప్పారు. మొత్తానికి తెరవెనక రాజకీయాలు చాలా నడిచినట్టు మాత్రం ప్రజల్లో బలమైన అనుమానాలు ఉన్నాయి. తెలంగాణలో కాంగ్రెస్‌కు అధికారం రాకుండా చూడడం కోసం బిఆర్ఎస్, బిజెపిలు ఒక్కటయ్యాన్న ప్రచారం కూడా అంతే బలంగా ఉంది. వామపక్షాలతో సీట్ల సర్దుబాటు చర్చల సంకేతాలు పంపిన కెసిఆర్ ఏకపక్షంగా అభ్యర్థుల జాబితా ప్రకటించి అది ముగిసిపోయిందని చెప్పడంద్వారా విమర్శలకు బలం చేకూర్చారు. తెలంగాణలో రాజకీయ ఆర్థిక సమస్యలు చాలా వున్నాయి. ప్రధానంగా కెసిఆర్ నియంతృత్వ పోకడలు కూడా కాంగ్రెస్ పార్టీకి కలసి వచ్చే అంశం. పబ్లిక్ సర్వీస్ కమిషన్ అసమర్థత, నిరుద్యోగులతో చెలగాటం వంటివి కూడా ప్రజల్లో బాగా చర్చగా మారాయి. ఇకపోతే ఎపి తెలంగాణల విభజన సమస్యలను పరిష్కరించక పోగా జటిలం చేసి ప్రయోజనం పొందాలనుకోడం బిజెపి రాజకీయాలకు పరాకాష్టగా చూడాలి. సంక్షేమ పథకాలు ,తెలంగాణ సెంటిమెంట్ గట్టెక్కిస్తుందని బిఆర్ఎస్ భావిస్తుండగా కర్ణాటక తరహాలో ఇక్కడా గెలుస్తామని కాంగ్రెసు నమ్మకంగా వుంది. సర్వేలు ఏం చెప్పినా తెలంగాణ ఎన్నికల పోరాటం తీవ్రంగానే వుంటుందని తాజా ప్రచారాలను బట్టి అర్థం చేసుకోవచ్చు. మొత్తంగా ఆయా రాష్ట్రాల్లో ఏ పార్టీ ఎంతగా ప్రజల ఆదరణ పొందు తున్నది ముఖ్యం. మధ్యప్రదేశ్‌లో అధికారం నిలబెట్టుకోవడంతో పాటు,రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్‌లలో పాగా వేయడం బిజెపికి అవసరం.

# కానరాని విల్లంబుల ధారణలు...

## కనుమరుగైన సాంప్రదాయాలు



(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494

యుగయుగాలుగా, తరతరాలుగా అవిచ్ఛిన్నంగా ప్రవహిస్తున్న క్షీరధార హైందవ సంస్కృతి. ఆ పాల వెల్లువలో పెల్లుబికిన మీగడ తరగలైన హైందవ సనాతన ప్రాచీన సంప్రదాయాలు క్రమేపీ కనుమరుగు అవుతున్నాయి. పురాణేతిహాస, రుతుపరమైన, మత ప్రమేయ యుక్త, శీతోష్ణస్థితి, స్థానిక పరిస్థితుల సంబంధమైనవిగా పెక్కు సాంప్రదాయాలు అనాదిగా ఆచరించ బడుతున్నాయి. ప్రాచ్య, పాశ్చాత్య సంస్కృతుల ప్రభావం కారణంగా హైందవ సనాతన ఆచారాలు ఒక్కొక్కటిగా అదృశ్యమవుతున్నాయి. అలాంటి వాటిల్లో "ఉపాధ్యాయ వారోత్సవ" సంప్రదాయం ముఖ్యమైనది. బడి పిల్లలు దసరా సెలవులలో విల్లంబులు ధరించి, గిలకలు పట్టి, ఇంటింటికీ తిరిగి గురుదక్షిణ" కోరడమే "ఉపాధ్యాయ వారోత్సవ" కార్యక్రమం.

అవసరమైన జ్ఞానం పొందేందుకు నాడు వీధిబడి ఆలంబనగా ఉండేది. అయితే ఇప్పుడు ఉన్నంతగా డబ్బు అప్పట్లో చెలామణిలో లేదు. వస్తుమార్పిడి ఉండేది. అదీ ధాన్య రూపంలోనే. అలాంటి పరిస్థితుల్లో వీధిబడి అయ్యవారికి కాస్త ఇబ్బందిగానే గడిచిపోయేవి రోజులు. అందుకే ఆయన బతకలేక బడిపంతులు అయ్యాడు. ఏదైనా పండగ వస్తే ఆయనకు జరుగుబాటు అంతంత మాత్రం. అప్పుడు ఆ ఊరివాళ్లే గౌరవంగా తలా కొంత భత్యం సమకూర్చేవారు. మరి పదిరోజుల పండగ దసరా వేళ ఊరితోపాటు తన ఇల్లూ కళకళలాడాలని గురువు, శిష్యులతో కలసి, గ్రామ పెద్దలు పోషకుల ఇళ్ళకు వెళ్ళి, వారి సాయం పొందేవారు.

దసరా వచ్చిందంటే ప్రతీ గ్రామంలోనూ గురువులూ వారివెంట పిల్లలూ ఊరంతా మృదువుగా మర్యాదగా వేడుకుంటారు. పలుమార్లు మిమ్మెపుడు అడుగంగ రాము, అల్లుంద్రవలె కాదు అలిగి మిమ్మడుగ, చెల్లెంద్ర వలెగాదు చెలగి మిమ్మడుగ, అల



విశ్వామిత్రుని వెంట రామలక్ష్మణులు విల్లంబులు ధరించి వెళ్ళడం నేపథ్యంగా తమ గురువును తోడ్కొని విద్యార్థులు చేతుల్లో రంగు బాణాలు ధరించి, దసరా పద్యాలు పాడడం, తమ తమ ఇల్లిల్లు తిరిగి తమ ఆయుధాలకు నివేదన తెమ్మంటూ, పప్పు బెల్లాలిమ్మంటూ తమను విద్యావంతులను చేస్తున్న గురువులకు కట్న కానులకలను ఇమ్మంటూ, అదే పాట, అదే ఆటగా గ్రామమంతా సందడితో ఎక్కడ కన్నా చిన్నారులే, ఎక్కడ విన్నా జయజయ ధ్వనాలే వినిపించేవి. పూర్వం విలువిద్య నేర్చుకొనే పిల్లలు తాము నేర్చిన విద్య దసరా నవరాత్రులలో ప్రదర్శించే వారు. అలనాటి ప్రదర్శనాచారక్రమం రానురాను తొమ్మిది రోజులలో గిలకలు చేత బట్టుకుని, తమ గురు వులకు బహుమానాలు, తమకు పప్పు బెల్లాలు సంపాదించే అలవాటు ఆచరణలోకి వచ్చినట్లు చెపుతారు. పిల్లల వయస్సు, తరగతిని బట్టి వివిధ కళలను పిల్లకు నేర్పి తమను పోషిస్తున్న పెద్దలతో చెప్పి మెప్పించి పెద్దలు ఆనందంగా ఇచ్చే కానుకలను పొందేవారు. పంతుళ్ళ వెనుక నడుస్తుంటే పిల్లలు వరుసల్లో పాడుతూ ప్రతి వాకిటా ఆగి దసరా మామూళ్ళు స్వీకరించే ఆత్మీయమైన ఆచార మిది. ప్రభుత్వ బడులు లేని ఎన్నో గ్రామాల్లో తమ స్థలాలను బడి పెట్ట డానికి నిస్వార్థంగా దానం ఇచ్చే వారు. ఆ బడి ఇంకా ఇంకా ఎదగాలని తమ ధనాన్ని దసరా కానుకగా అందించేవారు. విద్యా భ్యాసానికి చేయూతను ఇచ్చే వారు. ఇప్పట్లా వ్యవస్థీకృత పాఠశాలలు లేని కాలం. జీవితానికి తిరుగుతూ పాడుకునే పాటలు ఆ తరం వారికి గుర్తుకు రావలసినదే... ఆ అలవాటు ఇప్పుడు వెనుకబాటు అయింది. "పర గనాశ్వియుజ శుక్ల పక్ష మందు తెరగొప్ప దీవించ వస్తిమిట మేము శ్రీరస్తు విజయోస్తు దీర్ఘాయురస్తు, ధన కనక వస్తు వాహన సిద్ధిరస్తు. బాలకుల దీవెనలు బ్రహ్మ దీవెనలు, భూమి లోపల లేని భోగములు కల్గి ధనదాన్యములు కల్గి అంటూ శుభాకాంక్షలు తెలపడం... ఘనముగా కట్నములు గ్రక్కున ఇచ్చి, సెలవియ్యుడి మాకు శీఘ్రముగా, పట్టు పచ్చడి మిచ్చి పదిమాడలిచ్చి, గట్టి శాలువలిచ్చి కడియం లిచ్చి, అయ్యవారికి చాలు ఐదు వరహాలు, పిల్ల వాండ్లకు చాలు పప్పు బెల్లాలు, కొబ్బరి కురిడీలు కుండ బెల్లాలు అంటూ ఈయవలసిన వాటిని ఏకరువు పెడుతారు.

ఏదయా మీదయా మామీద లేదా ఇంత సేపుంచుట ఇది మీకు తగునా? దసరాకు వస్తిమని విసవిసలు పడక, రేపురా మాపురాస్ మళ్ళి రమ్మనక, చేతిలో లేదనక ఇవ్వలేమనక, ఇప్పుడే లేదనక, అప్పివ్వరనక, ఇరుగు పొరుగు వారు ఇస్తారు సుమ్మి, శీఘ్ర ముగ పంపుడి శ్రీమంతులార అంటూ ఇవ్వడంలో జాప్యం చేయవద్దని, వాయిదా చేయవద్దని దొమ్మరులము గాము ఆడి మిమ్మడుగ, మంత్ర తంత్రము కాదు మాయచే నడుగ, బలవంతులము కాదు బలముచే నడుగ, నిలువు జీతము కాదు నిలిచి మిమ్మడుగ అంటూ గడుసుగా చెపుతారు. పావలా బాడైతే పట్టేది లేదు,అర్ధ రూపాయయైతే అంటేది లేదు, ఒక్క రూపాయైతే ఒప్పేది లేదు, అయ్య వారికి చాలు ఐదు వరహాలని, కనీస గురు దక్షిణ పేర్కొంటారు...అలా గురు దక్షిణ రాబట్టి జయ విజయ భవ, దిగ్విజయీభవ అంటూ బాలల దీవెనలు బ్రహ్మ దీవెనలుగా" వర్ణిస్తూ భరతవాక్యం పలుకుతారు. దేవతా వేషధారులై ఆ చిన్నారులు ఘనమైన పద్యాలు చదువుతూ ఆశ్శీస్సులు అందిస్తే ఊరి పెద్దలు, పోషకులు ముగ్ధులైన నేపథ్యం మరిచి పోలేని తీపి గుర్తులు. ఎల్లపుడూ చదువులో నిమగ్నమవు తూండే పిల్లలు శరన్నవ రాత్రులలో ఆటవిడుపుగా, గురుదక్షిణ పొందే సంబరాల కార్యక్రమంగా ఆశ్వయుజ పాడ్యమి మొదలు విజయ దశమి దాకా నాడు కనిపించే పిల్లల విల్లంబులు ధారణలు, వినిపించిన సంప్రదాయ పద్యాలు నేడు ఆధునిక మాటున పూర్తిగా కనుమరుగైనాయి.

# సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం




**'ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుట కు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు...**

**-ఎడిటర్**


# చదువు



దినకర్ ఒక ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్నాడు, కెమికల్ కంపెనీ కావడం తో షిఫ్ట్ పద్ధతిలో పనిచేయాల్సి ఉంటుంది ప్రతీ వారం తన షిఫ్ట్ మారుతూ వుంటుంది.!చదువుపై శ్రద్ధ ఉన్నా తన పరిస్థితి కి ఉన్నత చదువు చదవలేక పోయాడు,ఈ ఉద్యోగం కూడా తను ఇంటర్ వరకు చదువుకోవడం వలన ,బాగా ఆ సబ్జెక్ట్స్ పై అవగాహన వుండడం వలన సంపాదించు కున్నాడు.దినకర్ కి ఒకగానొక్క కొడుకు భద్ర,కొడుకుని ఎలాగైనా మంచి చదువు చెప్పించాలని అని మంచి స్కూల్ లో చేర్పించాడు, ఇక నా కొడుక్కి చదువులో ఏ ఇబ్బందీ ఉండదు అని అనుకున్నాడు..!ఒక రోజు దినకర్ కి సెలవురోజు కావడం తో కొడుకుతో సరదాగా గడుపుతున్నాడు..!ఆ సందర్భం లో మన గుండెకు ఎన్ని గదులు ఉంటాయి అని అడిగాడు?. భద్ర జవాబు చెప్ప లేదు, తర్వాత వేరే సబ్జెక్ట్ మీద ప్రశ్న అడిగాడు అదికూడా జవాబు చెప్పలేదు భద్ర.!.భద్ర జవాబు చెప్పకపోయే సరికి" దినకర్ కాస్త నిరాశకు లోనయ్యాడు!".అసలు నువ్వు స్కూల్ కి వెళ్లి ఏం చేస్తున్నావు అని అన్నాడు?.తన తండ్రి తనని కొడతాడు అన్న భయం తో ఏడుస్తూ భద్ర దినకర్‌ని గట్టిగా పట్టుకొని "నాన్న నాకు ఏం అర్థం కావడం లేదు అని ఏడుస్తూ అన్నాడు"!.దినకర్ కి అప్పుడు అర్థం అయ్యింది తన బాధ్యత తను సక్రమంగా నిర్వర్తించలేదు అని ,పిల్లాడిని మంచి స్కూల్ లో చేర్పించగానే సరిపోదు వాడికి ఏం అర్థం అవుతుంది అన్నది తెలుసుకోవడం కూడా తన బాధ్యతే అని తెలుసుకున్నాడు.భద్ర నువ్వు బాధపడాల్సిన అవసరం లేదు నేను నీకు అర్థం అయ్యేలా చదువు చెపుతాను అని కొడుకు బాధ్యత తీసుకున్నాడు. తనకి పని వున్నా రోజులో ఒక గంట ఏదో ఒక సమయం లో కొడుకు కోసం కేటాయించాడు. చూడు భద్ర, నువ్వు ముందు ఈ గైడ్ చదవడం మానే, టెక్స్ట్ బుక్ వుంటుంది కదా ముందు దాన్ని చదివి అర్థం చేసుకో , దేన్నైనా ముందు అర్థం చేసుకోవడానికి ప్రయత్నం చేయు అప్పుడే అది నీకు అవగతం అవుతుంది,తర్వాత ప్రాక్టీస్ కోసం గైడ్ ని ఉపయోగించాలి అని చెప్పి, ప్రతీ పాఠం తాను చదివి అర్థం అయ్యేలా కొడుక్కి చెప్పే వాడు.అన్ని బాగా అర్థం అవడం తో భద్ర లో మంచు పురోగతి కనిపించింది,ఇప్పుడు చదువు పట్ల వున్న భయం భద్ర కి పోయింది.కొడుకు చదువు పట్ల తండ్రి కి కూడా నమ్మకం కలిగింది.

**-మళ్ళ కారుణ్య కుమార్**
**అమ్మవారి పుట్టుగ (గ్రా)**
**శ్రీకాకుళం, 8328437637**

# కాంగ్రెస్‌లో మరోమారు సిఎం సీటు రచ్చ



హైదరాబాద్,అక్టోబర్18 : ఆలు లేదు..చూలు లేదు..కొడుకు పేరు సోమలింగం అన్నది సామెత. కాంగ్రెస్ పార్టీకి ఇది బాగా సరిపోతుంది. వరుసగా ఎన్నికల్లో ఓడిపోతున్నా..ఎన్నికల ముందు మాత్రం అంతులోని వారంతా ఆతము సిఎం పదవికి అర్హులమని ప్రకటిస్తారు. తాజాగా జానారెడ్డి తన మనసులో మాటను బయటపెట్టారు. తాను సిఎం కావాలన్న కోరికను బయటపెట్టారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీలో సీఎం సీటు ఆశావాహుల సంఖ్య పెరుగుతోంది. తాజాగా సీఎం కుర్చీపై కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జానారెడ్డి తన మనసులోని ఆశను, అభిప్రాయాన్ని బయటపెట్టారు. ప్రజల హృదయాల్లో తాను సీఎం కావాలని ఉందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నల్గొండ జిల్లా గుర్రంపోడులో జరిగిన కార్యక్రమంలో ఈ ప్రకటన చేశారు. తనకు తానుగా ఏనాడు, ఏ పదవీ కోరుకోలేదన్నారు. సీఎం అయ్యే అవకాశం హఠాత్తుగా రావచ్చేమోనని అన్నారు. ఏ పదవి వచ్చినా కాదననని చెప్పారు. ఇప్పటి వరకు ఏ సీఎం చేయనన్ని శాఖలు తానును నిర్వర్తించానని జానారెడ్డి చెప్పుకొచ్చారు. 21 ఏళ్ల వయసులోనే రాజకీయాల్లోకి వచ్చానని, 36 ఏళ్లకే మంత్రిని అయ్యాయని గుర్తు చేసుకున్నారు. తనకు 55 ఏళ్ల రాజకీయ అనుభవం ఉందని, ఏ పదవులైనా వాటంతట అవే వస్తాయంటూ ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది కాబట్టే ఎక్కువ మంది పార్టీలోకి వస్తున్నారని ఆయన అంచనా వేశారు. ప్రధానమంత్రిగా పీవీ నరసింహారావు కాలేదా? అని ఆయన అన్నారు. అవసరమైతే తన కొడుకు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తాడని, తాను ఎమ్మెల్యేను అవుతానని ఆయన తెలిపారు. కాగా జానారెడ్డి ఈసారి ఎన్నికల్లో పోటీ చేయడం లేదు. ఆయన కుమారుడు జయవీర్ నాగార్జున సాగర్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. ఇకపోతే కాంగ్రెస్‌లో నల్లగొండ నుంచే సిఎం పోటీకి ఎక్కువ మంది ఉన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలు కూడా సిఎం రేసులో ఉన్నారు. పొన్నాల లక్ష్మయ్య రాజీనామా చేశారు కనుక ఒక పోటీ తప్పింది. ఇక మల్లు భట్టి విక్రమార్క, విహెచ్, రేవంత్‌లు కూడా పోటీలో ఉన్నారు. వీరంతా సిఎం పదవి కోసం ఇప్పటి నుంచే కర్చీఫ్ వేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తాను సీఎం రేసులో ఉన్నానని ఆయన చెప్పడం ఇప్పుడు పార్టీలోనూ, రాజకీయవర్గాల్లోనూ చర్చనీయాంశమైంది. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డి తానే సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తానని చెప్పుకుంటున్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం ఖాయమని, డిసెంబర్ 9న ఇందిరమ్మ రాజ్యం ఏర్పడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అదే రోజు ఎల్బీ స్టేడియంలో ఆరు గ్యారంటీలపై సంతకం పెట్టడం ఖాయమన్నారు. ఆ సభకు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లిఖార్జున ఖర్గే వస్తారని చెప్పుకొచ్చారు. 2018తో పోలిస్తే ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చాలా బలపడిందన్నారు. భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి సైతం సీఎం సీటు వైపు ఆశగా చూస్తున్నారనే ప్రచారం జరుగుతోంది.

# రాహుల్ ఎలక్షన్ గాంధీ పేరు మార్చుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

నిజామాబాద్ జిల్లాలో కేవలం ఒక్క బీసీ సంక్షేమ హాస్టల్ మాత్రమే ఉండేదని, సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత 15 హాస్టళ్లకు పెంచారని చెప్పారు. రాష్ట్రంలో బీసీలు ఎంతమంది ఉన్నారో , వాళ్ల స్థితిగతులు ఏమిటో తెలుసు కాబట్టే ఇవన్నీ చేసుకోగలిగామని అన్నారు. ఇవాలేమో రాహుల్ గాంధీ వచ్చి బీసీల కులగణన చేయాలంటూ కొత్తగా మాట్లాడుతున్నారని విమర్శించారు. రాహుల్ గాంధీ వచ్చి తమకు ఏమీ చెప్పనవసరం లేదని, అధికారంలోకి వచ్చిన వెంటనే తాము బీసీలకు పెద్దపీట వేశామని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అంటే బీసీల ప్రభుత్వం అని స్పష్టం చేశారు. దాదాపు 8 వేల మంది బీసీ బిడ్డలకు స్కాలర్ షిప్ లు అందిస్తూ విదేశాల్లో చదువుతున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం దేనిని స్పష్టం చేశారు.రాజకీయాల కోసం మాటలు మాట్లాడే వాళ్లను నమ్ముదామా లేకపోతే ఎన్నికలు లేకున్నా కూడా మీకోసం అం డగా నిలబడే సీఎం కేసీఆర్ ని నమ్ముదామా అన్నది ఆలోచించాలని ప్రజలను కోరారు. గతమంతా కరువు కాటకాలతో అల్లాడిన తెలంగాణను బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ సస్యశ్యామలం చేశారని తెలిపారు. బోధన్ నియోజకవర్గంలో పెద్ద నాయకుడు అని చెప్పుకునే మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ హయాంలో నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నప్పటికీ రైతులు సాగునీటి కోసం పడిన కష్టాలు మర్చిపోలేమని స్పష్టం చేశారు. 2014 తర్వాత చెరువులను, కుంటలను, డిస్ట్రిబ్యూటరీ కాలువలను మంచిగా చేసుకుని రైతులకు నీళు అందిస్తున్నామని వివరించారు. తెలంగాణలోనే కాకుండా నిజామాబాద్ జిల్లాలో కూడా సాగు విస్తీర్ణం దాదాపుగా రెట్టింపు అయిందని, మూడు పంటలు సాగు చేసే రైతులు వచ్చారని తెలిపారు. ఒక బోధన్ నియోజకవర్గంలోని 53 వేల మంది రైతులకు రైతుబంధు వస్తోందని అని చెప్పారు. గత పది ఏళ్లలో జరిగిన అభివృద్ధిని పునసమీక్ష చేసుకొని ఇంకా అభివృద్ధి సంక్షేమ ఫలాలను పెంచుకోవా లని నిర్ణయించి సీఎం కేసీఆర్ గారు మేనిఫెస్టోలో ప్రకటించారన్నారు. భూములేని రైతు కూలీలు, పట్టణ పేదల వంటి వారి కోసం కేసీఆర్ బీమా పథకాన్ని అమలు చేస్తామని సీఎం ప్రకటించారని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ ఏది చేసినా కూలంకషంగా ఆలోచించి అధ్యయనం చేసి ప్రకటన చేస్తారని కాబట్టి రైతు భీమా తరహాలో పేదల కోసం కెసిఆర్ బీమా ను రూపకల్పన చేశారని వివరించారు. దాదాపు 96 లక్షల మందికి ఈ పథకం వర్తిం చేలా ప్రణాళికలు రూపొందించామని స్పష్టం చేశారు. అంతేకాకుండా రాష్ట్రంలోని మహిళలందరికీ సౌభాగ్య లక్ష్మి పథకం కింద రూ. 3000 ఇవ్వాలని సీఎం కేసీఆర్ మేనిఫెస్టోలో పెట్టడం చారిత్రాత్మకమని, బీఆర్ఎస్ పార్టీ మరోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుబంధు మొత్తాన్ని రూ. 12 వేలకు చేసుకుంటామని, ఆ తర్వాత ఏటేటా పెంచుకుంటూ వెళ్లి 16 వేలకు తీసుకువెళ్తామని వివరించారు.

# కేంద్ర ఉద్యోగులకు మోదీ సర్కార్ బొనాంజా

## అడ్హాక్ బోనస్ కు కేంద్రం ఆమోదం

న్యూఢిల్లీ,అక్టోబర్18 : కేంద్ర ఉద్యోగులకు మోదీ సర్కార్ బంపర్ బొనాం జా గిఫ్ట్ అందించింది. నాన్-ప్రొడక్టివిటీ లింక్డ్ బోనస్ (అడ్హాక్ బోనస్)ను కేంద్ర నరేంద్ర మోదీ ప్రభుత్వం ఆమోదించింది.దీపావళికి ముందే కేంద్ర ఉద్యోగులకు ప్రభుత్వం నుంచి ఈ పెద్ద కానుక అందించింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 2022-23 సంవత్సరానికి బోనస్‌గా రూ.7,00 0ను అందిస్తున్నట్లుగా ఆర్థిక మంత్రిత్వ శాఖ మంగళవారం గరిష్ట పరిమి తిని నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని గ్రూప్ బీ, గ్రూప్ సీల్లోకి వచ్చే నాన్ గెజిటెడ్ ఉద్యోగులకు కూడా బోనస్ అందించింది మోదీ కెబినెట్. ఇది కాకుండా, కేంద్ర పారామిలిటరీ బలగాలు, సాయుధ దళాల ఉద్యోగులకు అడహాక్ బోనస్ ప్రయోజనం కూడా ఇవ్వనుంది. ఈ బోనస్ లో భాగంగా 30 రోజుల జీతంతో సమానంగా డబ్బు అందిస్తోంది. గ్రూప్ లోని కేంద్రాలకు 30 రోజుల జీతంతో సమానమైన బోనస్ ఇస్తున్నట్లుగా చెప్పింది. ఇది గ్రూప్ సి ఉద్యోగులకు కూడా అందిస్తోంది. గ్రూప్ బికి చెందిన అన్ని నాన్-గెజిటెడ్ ఉద్యోగులకు, ఉత్పాదకతతో అనుసంధానిం చబడిన బోనస్ పథకం పరిధిలోకి రాని వారు కూడా ప్రయోజనం పొం దుతారు. ఒకవైపు దీపావళికి ముందే కేంద్ర ఉద్యోగుల దీపావళిని మరింత శోభాయమానంగా నిర్వహించేందుకు ప్రధాని మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం సన్నాహాలు చేస్తుండగా.. ఈరోజు బుధవారం ప్రభుత్వం నుంచి మరో భారీ ప్రకటన వెలువడింది. ఉద్యోగుల డియర్‌నెస్ అలవెన్స్ (డిఎ పెంపు) పెంపుపై ప్రభుత్వం పెద్ద ప్రకటన చేసింది.

## ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నోడల్ అధికారులు విధులు నిర్వహించాలి



**జగిత్యాల అక్టోబర్ 18 (ప్రజామంటలు):** ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు నోడల్ అధికారులు విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ యాష్మిన్ భాషా అన్నారు. మంగళవారం రాత్రి జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లతో కలిసి ఎన్నికల నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... నవంబర్ 30 న జరుగనున్న శాసన సభ ఎన్నికల దృష్ట్యా జిల్లాలోని కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి నియోజక వర్గాలలో అన్ని ఏర్పాట్లు నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలన్నారు. సి -విజిల్, సువిధ, వంటి వాటి పై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. పోలింగ్ సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని, అవసరమైన సామాగ్రి ముందస్తు గా సమకూర్చలన్నారు. ఆయా పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు చేపట్టాలని,పోలింగ్ సిబ్బంది కేంద్రాలకు చేరుకునేందుకు వాహనములు సమకూర్చాలని అన్నారు. మాడల్ కోడ్ ను ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అమలు పరచాలని అన్నారు.ఎన్నికల నిర్వహణకు ఆయా రిటర్నింగ్ అధికారులు ఏర్పాట్లు చేయాలనీ అన్నారు. అనంతరం స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటు హక్కు వినియోగం పై రూపొందించిన స్టిక్కర్ లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, దివాకర, ఆర్డీవోలు నరసింహ మూర్తి, రాజేశ్వర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవాలయమునకు విరాళం అందచేసిన దాతలు



**కొడిమ్యాల అక్టోబర్ 18 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండల కేంద్రంలోని పునర్నిర్మాణం జరుగుతున్న శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయానికి కొడిమ్యాల గ్రామానికి కు చెందిన జంగ ఓదెలు – లస్మవ్వ ల కొడుకు కోడలు నిర్మాణ కమిటి సభ్యుడు అయిన మల్లేశం–లహరి కూతురు శ్రీజ, కుమారుడు సాకేత్ ల కుటుంబం "శాశ్వత చందా దారులుగా" 25,116 రూపాయలను విరాళము గా అందజేసినారు. విరాళం అందచేసిన దాతలకు ఆలయ అర్చకులు నాగరాజు రమేష్ తీర్థ ప్రసాదాలు అందజేసి మంగళాశాసనాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాతలు, నిర్మాణ కమిటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. ఇట్టి విరాళం అందజేసిన దాతల కుటుంబానికి గ్రామస్థుల తరపున భక్తుల తరఫున నిర్మాణ కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసినారు.




జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ వాణి సహకార జూనియర్ కళాశాలలో బుధవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు బతుకమ్మను పేర్చి బతుకమ్మ పాటలకు అనుగుణంగా చప్పట్లు కొడుతూ నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణ బతుకమ్మ పాటలతో సందడిగా మారింది.

# కాంట్రాక్టర్ నిర్లక్ష్యం - పాలకుల అలసత్వం

బుగ్గారంలో రోడ్డు ప్రమాదం - వ్యక్తికి తీవ్ర గాయాలు

త్రుటిలో తప్పిన ప్రాణాపాయం

సమయ స్ఫూర్తితో స్పందించిన ఎస్సై సందీప్

రాత్రికి రాత్రే.. హుటాహుటిన రోడ్డు క్లియర్

తొలగిన రాకపోకల ఇబ్బంది

కూలీలకు ఆర్థిక సాయం అందజేసిన ఎస్సై సందీప్

ఎస్సై సందీప్ సేవలకు ఫిదా అయిన బుగ్గారం ప్రజలు

అధికారుల తీరుపై మండి పడుతున్న బుగ్గారం వాసులు



**బుగ్గారం అక్టోబర్ 18 (ప్రజామంటలు):** కాంట్రాక్టర్ నిర్లక్ష్యం – పాలకుల అలసత్వం వలన జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రములో మంగళవారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. భారతపు శేఖర్ అనే యువకుడు తీవ్ర గాయాల పాలయ్యాడు. త్రుటిలో ప్రాణాపాయం నుండి బయట పడ్డారు. గత కొన్ని రోజుల్లో మరో పలు వాహనాలు కూడా ప్రమాదానికి గురై త్రుటిలో తప్పించుకున్నారు. పాలకుల అలసత్వంతో.... డ్రైనేజీ కాంటాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అందుకే ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆరోపించారు.స్థానిక ఎస్సై సందీప్ మంగళ వారం రాత్రికి రాత్రి సమయ స్ఫూర్తితో స్పందించారు. వెంటనే సంబంధిత కాంట్రాక్టర్ లేబర్లను పిలిపించారు. రోడ్డుకు అడ్డంగా ఉన్న మిల్లర్, కర్రలు, రేకులు, ఇసుక, సియింట్ ఇటుక దిమ్మలు తొలగింప జేశారు. వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేశారు. రాత్రిపూట పని చేసి సమస్య పరిష్కారానికి కృషి చేసిన కూలీలకు ఎస్సై సందీప్ స్వయంగా ఆర్థిక సాయం అందజేశారు. బుగ్గారం ఎస్సై సందీప్ స్పందించిన తీరు, ఆయన చేసిన కృషి, స్వయంగా కూలీలకు తాను చేసిన ఆర్థిక సాయంను వీక్షించిన గ్రామస్థులు ఎస్సై సందీప్ ను అభినందించారు. కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సై సేవలకు గ్రామస్తులు ఫిదా అయిపోయారు.

### ప్రమాదానికి కారణాలు:

బుగ్గారం లోని ప్రధాన మెయిన్ రోడ్డు వాటర్ ట్యాంక్ దగ్గర, ఎడ్ల నాగలి ప్రాంతంలో డబల్ రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణ కాంట్రాక్టర్ సంబంధీకులు కంకర, ఇసుక, మిల్లర్, కర్రలు, రేకులు, సిమెంట్ బ్రిక్స్ శిథిలాలు రోడ్డుపై అడ్డదిడ్డంగా ఉంచారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.డబల్ రోడ్డుకు ఇరుప్రక్కల వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగిందన్నారు.పలు వాహనాలు ప్రమాదంకు గురయ్యాయని గ్రామస్తులు తెలిపారు. ప్రమాదానికి గురైన శేఖర్ కు





త్రుటిలో ఘోర ప్రమాదం తప్పిందన్నారు. రోడ్డు పక్కనే త్రవ్విన లోతైన డ్రైనేజీ కందకంలో పడి ఉంటే ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లేదని గ్రామస్తులు వివరించారు. బుగ్గారంలో నిర్మించిన డబల్ రోడ్డు పనులు గానీ, ప్రస్తుతం కొనసాగుతున్న డ్రైనేజీ పనులు గానీ, డివైడర్ పనులు గానీ, సెంట్రల్ లైటింగ్ పనులు గానీ నిబంధనలకు విరుద్ధంగా, నాసిరకంగా, నాణ్యతా లోపంతో నిర్మాణం జరిగాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులతో పాటు జిల్లా కలెక్టర్ వరకు పిర్యాదులు చేసినా చర్యలు శూన్యం అయ్యాయని గ్రామస్తులు మండి పడుతున్నారు. పనుల వద్ద నిత్యం పర్యవేక్షించాల్సిన ఇంజనీరింగ్ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని, వారు పత్తకు లేకుండా పోయారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక పాలకులు, అధికారులు అమ్యామ్యాలకు ఆశపడి ఇలా నిబంధనలకు విరుద్ధంగా, నాసిరకంగా, నాణ్యతా లోపంగా పనులు జరిగినా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వచ్చాయి. ప్రజలు అనేక రకాలుగా నష్టాలకు గురైనా, చివరకు ప్రమాదాలకు గురవుతున్నా వారు పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామస్తులు, మండల ప్రజలు తీవ్రంగా మండి పడుతున్నారు.

## విద్యుత్తు డిజిటల్ చెల్లింపులపై అపోహాలు వద్దు




**జగిత్యాల అక్టోబర్ 18 (ప్రజామంటలు):** విద్యుత్తు వినియోగదారులు డిజిటల్ చెల్లింపుపై ఎలాంటి అపోహాలు పడవద్దని తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల సంఘం 327 జిల్లా కార్యదర్శి ఎన్ రాంజీ నాయక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని విద్యానగర్ ప్రాంతంలో విద్యుత్ వినియోగదారులకు బిల్లుల చెల్లింపులపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిజిటల్ విధానాల్లో మీ విద్యుత్ బిల్లులు చెల్లించినట్లయితే మీ విలువైన సమయం వృధా కాకుండా ఉంటుందని అన్నారు. డిజిటల్ ద్వారా బిల్లు చెల్లించగానే అప్డేట్ అవుతుందని దీనిపై ఎలాంటి అపోహాలు అవసరం లేదని అన్నారు. సకాలంలో బిల్లులు చెల్లించి మెరుగైన విద్యుత్తును పొందటానికి సంస్థకు సహకరించాలని వారు కోరారు. కలెక్షన్ సెంటర్ లోనే బిల్లు చెల్లించడానికి వచ్చినట్లయితే వినియోగదారుల సమయం వృధా అవుతుందని దానికి ప్రత్యామ్నాయంగా ఫోన్ పే, గూగుల్ పే లాంటి డిజిటల్ చెల్లింపులను వినియోగించుకోవాలని వినియోగదారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో భూమేష్, జేఏవో రాజేశం, ఎల్. ప్రకాష్, రమేష్, సుధాకర్, ఎండి తాప్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

## నెల్లుట్ల క్లాస్ రోడ్డు వద్ద కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇందిరకు గజమాలతో స్వాగతం



**స్టేషన్ ఘన్ పూర్ అక్టోబర్ 18 (ప్రజామంటలు):** నెల్లుట్ల క్రాస్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు స్టేషన్ ఘనపూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, టీపిసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర కు గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం రఘునాథ్ పల్లి మండల పరిధిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి గోవర్ధనగిరి గ్రామంలోని దర్గాలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్టేషన్ ఘనుపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసిన అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి సింగపురం ఇందిర మాట్లాడుతూ, అవకాశం కల్పించిన ఏఐసిసి నాయకులకు మరియు టిపిసిసి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. నన్ను ఎంతగానో ఆదరించే స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మరియు ముఖ్య నాయకులు ఈరోజు ఘనస్వాగతం పలికినందుగాను వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఆకట్టుకున్న శాకాంబరి అలంకరణలు

(రామ కిష్టయ్య సంగన భట్ల)

**ధర్మపురి అక్టోబర్ 18 (ప్రజామంటలు):** ధర్మపురి క్షేత్రస్థ శ్రీరామలిం గేశ్వర ఆలయంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవ వేడుకలలో భాగంగా కూష్మాండ రూపిణియైన శ్రీ శారదామాతకు బుధ వారం చేసిన శాకాంబరి అలంకరణలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

### శాకాంబరి ప్రత్యేకతలు:

పూర్వకాలంలో భూలోకంలో అనావృష్టి సంభవించి, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురైన నేపథ్యంలో, మునీశ్వరులంతా జగన్మాతను స్తుతించి, ఆకలి దప్పులతో అలరారు తున్న ప్రజలను కాపాడాలని ప్రార్థించారు. అప్పుడు ఆది దేవత కరుణించి 'శతాక్షీదేవి'గా ప్రజలచే కొలువ బడుదునని, తన దేహం నుండి అనేక విధములైన శాకములు ఉద్భవించి, సకాల వర్షాలు కురిసి, పాడి పంటలు సమృద్ధిగా కలిగి, భూతలం సస్యశ్యామలమై సుభిక్షంగా మారి భూలోకంలో ప్రజలు సుఖ శాంతులతో వర్ధిల్లగల రని అభయ మిచ్చినట్లు పురాణ కథనాలు. అప్పటి నుండి శరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారిని శాకాంబరీ



మాతగా అలంకరించి పూజించడం ఆచారం గా వస్తున్నది. శ్రీశాకాంబరీతి పాఖ్యానంలో తదాయ స్యాంమేహం భువి అని చండీపాఠం లో వర్ణించిన రీతిలో బెండ, ఆలు, టమాటా, దొండ ఆదిగా కూరగాయలతో మాతను గురు వారం మాలాలంకృత గావించారు. దేవ స్థానం ఏసీ ఈఓ శ్రీనివాస్ మార్గ దర్శకత్వం లో, పునరుద్ధరణ కమిటీ అధ్యక్షుడు రామయ్య, సభ్యుల పర్యవేక్షణలో, సూపరింటెండెంట్ కిరణ్, సీ.అ. శ్రీనివాస్ ఆధ్వర్యం లో, ఆస్థాన వేదపండితులు బొజ్జా రమేశ్ శర్మ, ముత్యాల శర్మ, పాలెపు ప్రవీణ్ శర్మ నేతృత్వం



లో, పాలెపు సందీప్ శర్మ, నంబి అరుణ్, అర్చకులు దేవళ్ళ విశ్వనాథ శర్మ తదితరులు చతుష్షష్టి పూజలు, కన్యకా సువాసిని పూజాది ప్రత్యేక అర్చనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంప్రదాయాచరణాసక్తులైన భక్తులు పాల్గొన్నారు. అలాగే శ్రీనర్మదేశ్వర మందిరం లో ప్రతిష్ఠిత దుర్గామాతకు వేద విదులైన మధు శంకర శర్మ, పాలెపు చంద్రమౌళి శర్మలచే చండీ పారాయణం, చతుష్షష్టి పూజలు నిర్వహించగా, అశేష భక్తజనం పాల్గొ న్నారు. టిటిడి కల్యాణ మంటపంలో వంశీకృష్ణ, ప్రశాంత్, తిమ్మాపూర్ గ్రామంలోనూ శ్రీసీతా రామాలయంలో శరన్నవరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గ గాయత్రి శివాలయంలో సీతారామశర్మ, వాసవి కన్యకా పరమేశ్వరీ ఆలయంలో ఒజ్జల విలాస్ శర్మ ఆధ్వర్యంలో చతుష్షష్టి పూజలు గావించారు.

## డిజిటల్ చెల్లింపులపై అపోహాలు వద్దు

**గొల్లపల్లి అక్టోబర్ 18 (ప్రజామంటలు):** గొల్లపల్లి మరియు పెగడపల్లి మండలముల విద్యుత్తు వినియోగదారులు డిజిటల్ చెల్లింపు పై ఎలాంటి అపోహాలు పడవద్దని విద్యుత్ వినియోగదారులకు బిల్లుల చెల్లింపులపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిజిటల్ విధానాల్లో మీ విద్యుత్ బిల్లులు చెల్లించినట్లయితే మీ విలువైన సమయం వృధా కాకుండా ఉంటుందని అన్నారు. కలెక్షన్ సెంటర్ లోనే బిల్లు చెల్లించడానికి వచ్చినట్లయితే వినియోగదారుల సమయం



వృధా అవుతుందని దానికి ప్రత్యామ్నాయంగా ఫోన్ పే, గూగుల్ పే లాంటి డిజిటల్ చెల్లింపులను వినియో గించుకోవాలని వినియోగదారులను కోరారు. సకాలంలో బిల్లులు చెల్లించి మెరుగైన విద్యుత్తును పొందటానికి సంస్థకు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సూపరెంటెండింగ్ ఇంజనీర్ జి. సత్యనారాయణ పాటు ఏడిఈ వరుణ్ కుమార్, ఏఈ దివాకర్, మునిందర్, శ్రీనివాస్, మధు, ఏఏఓ రమేష్, సబ్ ఇంజనీర్లు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## అలరించిన రామకృష్ణ కళాశాలల ముందస్తు బతుకమ్మ వేడుకలు



**కోరుట్ల అక్టోబర్ 18 (ప్రజామంటలు):** రామకృష్ణ జూనియర్ డిగ్రీ మరియు పీజీ కళాశాలల ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగినాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన నృత్యాలు ప్రత్యేకంగా తెలంగాణ సాంప్రదాయం ఉట్టిపడేలా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ , డైరెక్టర్లు హరిప్రియ అంజయ్య గౌడ్, ప్రిన్సిపల్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సకినాల రాజు ఉపన్యాసక బృందం అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏకెవిఆర్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**భీమదేవరపల్లి అక్టోబర్ 18 (ప్రజామంటలు):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ఏకెవిఆర్ జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలలో మంగళ వారం ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉద్దేశిస్తూ ప్రిన్సిపల్ భూపతి శ్రీకాంత్ మాట్లాడుతూ, తెలంగాణలో ఆడపడుచులకు ఇష్టమైన పండుగ అన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రాంత సంస్కృతి, సాంప్రదాయాలను తెలియజేస్తుందన్నారు. అంతకుముందు విద్యార్థులు తంగేడు పువ్వుతో బతుకమ్మలు పేర్చి ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## డా. కల్వకుంట్ల సంజయ్ పుట్టినరోజు వేడుకలు



**కోరుట్ల అక్టోబర్ 18 (ప్రజామంటలు):** కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తనయులు, బిఆర్ఎస్ పార్టీ కోరుట్ల ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించి, కోరుట్ల ఏరియా ఆసుపత్రిలో డెలివరీ పేషెంట్లకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్స్ పంపిణీ చేసిన పట్టణ బిఆర్ఎస్ యూత్. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు ఎండి సనావుద్దీన్, గెల్లె గంగాధర్, యూత్ అధ్యక్షులు జాల వినోద్, ప్రధాన కార్యదర్శి పుప్పాల నాగరాజు, ప్రచార కార్యదర్శి చిత్తారి ఆనంద్, మైనార్టీ యూత్ ఉపాధ్యక్షులు ఎండి అస్లాం, ఆమేర్, ప్రధాన కార్యదర్శి ఎండి అర్బాజ్, తలహ, మరియు తదితరులు పాల్గొన్నారు.

## పంచముఖ హనుమాన్ దేవాలయంలో అన్నదానం

**జమ్మికుంట అక్టోబర్ 18 (ప్రజామంటలు):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలో ని అయ్యప్ప నగర్ లో ఉన్న పంచముఖ హనుమాన్ టెంపుల్ లో దుర్గామాత పూజలు నిర్వహించి మహా అన్నదాన కార్యక్రమం చేయడం జరిగినది. ఇందులో పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, కౌన్సిలర్ శ్రీలత, ఆలయ చైర్మన్ పొనగంటి మల్లయ్య, అవినాష్ కాలనీ వాసులు పాల్గొన్నారు.



prajamantalau daily pages (19-10)_times of varha main (13-2).qxd 10/19/2023 5:18 AM Page 5



# 10 ఏండ్లలో చేసిన పనులే తమను గెలిపిస్తాయి

**మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**



**సనత్ నగర్ అక్టోబర్ 18 (ప్రజామంటలు):** గత 10 ఏండ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే మూడోసారి తిరిగి బీ.ఆర్.ఎస్ పార్టీకి పట్టం కడతాయని మంత్రి తలసాని స్పష్టం చేశారు. బుధవారం సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని పద్మారావు నగర్ పార్క్ వద్ద నూతన ంగా ఏర్పాటు చేసిన నియోజకవర్గంలోనే మొట్ట మొదటి పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. పద్మారావు నగర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అక్కడి నుండి పార్టీ కార్యాలయం వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీతో మంత్రికి స్వాగతం పలికారు. అక్కడ పార్టీ పతాకాన్ని మంత్రి ఆవిష్కరించారు. సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రాంతాలలో అనేక అభివృద్ధి పనులు చేపట్టామని, 50 సంవత్సరాలలో జరగని అభివృద్ధి పనులను తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సహకారంతో చేశామని వివరించారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలన్నింటిని పరిష్కరిస్తూ వచ్చామని తెలిపారు. ఇంటింటి ప్రచారంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అర్హులైన వారిలో అనేకమందికి సంక్షేమ పథకాలను అందజేసిన విషయాన్ని గుర్తుచేశారు. పార్టీ కార్యాలయంను వేదికగా చేసుకొని ఎన్నికల ప్రచార సరళిపై పార్టీ శ్రేణులు చర్చించి కార్యాచరణను రూపొందించుకోవాలని చెప్పారు. పద్మారావు నగర్ లో జరిగే ఎన్నికల ప్రచార విధానం, అభివృద్ధి కార్యక్రమాలు నగరానికే ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ముమ్మాటికి తిరిగి సనత్ నగర్ లో ఎగిరేది గులాబి జెండానేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హేమలత, పద్మారావు నగర్ బీ.ఆర్.ఎస్ పార్టీ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, బన్సీలాల్ పేట డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు ఏసూరి మహేష్, రమణ, శైలే ందర్, హరిచారి, నిమ్మ నాగలక్ష్మీ, షెట్ల అంబిక, దుర్గా, రజనీష్, సురేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నోడల్ అధికారులు

## విధులు అప్రమత్తంగా నిర్వర్తించాలి

**కలెక్టర్ షేక్ యాష్మిన్ భాషా**

(రామకిష్టయ్య సంగనభట్ల)



**జగిత్యాల అక్టోబర్ 18 (ప్రజామంటలు):** రానున్న ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు నోడల్ అధికారులు అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల ప్రాదికారిణి, జగిత్యాల కలెక్టర్ షేక్ యాష్మిన్ భాషా అన్నారు. ఎన్నికల నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ యాష్మిన్ భాషా మాట్లాడుతూ... నవంబర్ 30న జరుగనున్న శాసన సభ ఎన్నికల దృష్ట్యా జిల్లాలోని కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి నియోజక వర్గాలలో అన్ని ఏర్పాట్లు నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలన్నారు. సి - విజిల్, సువిధ వంటి వాటిపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. పోలింగ్ సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని , అవసర మైన సామాగ్రి ముందస్తుగా సమకూర్చలన్నారు. ఆయా పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు చేపట్టాలని, పోలింగ్ సిబ్బంది కేంద్రాలకు చేరుకునేందుకు వాహనాలు సమకూర్చాలని అన్నారు. మాడల్ కోడ్ ను ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అమలు పరచాలని అన్నారు. ఎన్నికల నిర్వహణకు ఆయా రిటర్నింగ్ అధికారులు ఏర్పాట్లు చేయాలనీ అన్నారు. అనంతరం స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటు హక్కు వినియోగం పై రూపొందించిన స్టిక్కర్ లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, దివాకర, ఆర్డీవోలు నరసింహ మూర్తి, రాజేశ్వర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ముల్కనూర్ సొసైటీ డైరెక్టర్లు ఏకగ్రీవం





**భీమదేవరపల్లి అక్టోబర్ 18 (ప్రజామంటలు):** ముల్కనూర్ సహకార గ్రామీణ పరపతి సంఘం డైరెక్టర్ ఎన్నికల ప్రక్రియ సంఘ కార్యాలయంలో ఎన్నికల అధికారి నీరజ ఆధ్వర్యంలో జరిగింది. ఎన్నికల అధికారి వెల్లడించిన వివరాల ప్రకారం, సంఘానికి భర్తీ కావలసిన 5 పాలకవర్గ స్థానాలకు 11 మంది నామినేషన్లు వేయగా, పరిశీలనలో మీస మహేష్ నామినేషన్ చెల్లదని తెలిపారు. మీస మహేష్ ను ఎవరు బలపరచక పోవడంతో అతని నామినేషన్ తిరస్కరించ బడినదని తెలిపారు. కాగా అయిదుగురు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించు కోవడంతో 5 గురు డైరెక్టర్ల ఎన్నిక ఏకగ్రీవమైనట్లు తెలిపారు. ప్రస్తుత అధ్యక్షుడు అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి ప్యానల్ కు చెందిన బొల్లపల్లి వీరన్న (ముస్తఫాపూర్), కర్రె మహేందర్ (గోపాల్ పూర్), మంద శ్రీనివాస్ (కొప్పూర్), గుగులోతు బాషు (మల్లారం), చెవ్వల్ల బుచ్చయ్య (రంగయ్యపల్లి, వంగర) ఏకగ్రీవమయ్యారు.

## శ్రీ దుర్గా అమ్మవారిని దర్శించుకున్న

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డా. బోగ శ్రావణి**



**రాయికల్ అక్టోబర్ 18 (ప్రజామంటలు):** మండలంలోని ఇటిక్యాల గ్రామంలో శ్రీ దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నవ దుర్గా సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డా. బోగ శ్రావణి. ఈ కార్యక్రమంలో బిజెపి గ్రామ శాఖఅధ్యక్షులు రొట్టె శ్రీధర్, కిషన్ మోర్చా మండల అధ్యక్షులు కుంట రమేష్ రెడ్డి, గీత మోర్చా అధ్యక్షులు సత్తయ్య, లింబాద్రిగౌడ్, బీజేవైఎం నాయకులు తాళ్ల సాయికుమార్, బయ్యని అంజయ్య, లోకినీ అర్జున్, సంతోష్, శివాజీ, నవీన్, సామల్ల గోపి మరియు నవ దుర్గా సేవా సమితి సభ్యులు మరియు మహిళలు పాల్గొన్నారు.

## మాతృభాషలోనే విద్యను బోధించాలి

**విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర సంఘటన కార్యదర్శి, లింగం సుధాకర్ రెడ్డి**



**జమ్మికుంట అక్టోబర్ 18 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్రంలో విద్యాప్రమాలు తగ్గాయని విద్య మెరుగుపడాలంటే మాతృభాష విద్య బోధించవలసిందిగా భారతీయ సంస్కృతి సంప్రదాయాలను మరియు సనాత ధర్మ పరిరక్షణకై విద్య ఎంతో తోడుపడుతుందని అలాంటి విద్యను శ్రీ సరస్వతి శిశు మందిరాలు అందిస్తాయని జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ' స్వర్ణజయంతి ఉత్సవంలో, స్వర్ణ జ్యోతి భవనాన్ని ప్రారంభం సందర్భంగా ' వారు పూర్వ విద్యార్థులకు పోషకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు శీలం శ్రీనివాస్, పాఠశాల వ్యవస్థాపకులు పూజలు సాంబయ్య, విద్యాపీఠ రాష్ట్ర సంఘటన కార్యదర్శి పథకమూరి శ్రీనివాసరావు, పాక రాజమౌళి, కాటం రవీందర్, స్థానిక మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు, గంగాడి కృష్ణారెడ్డి సమితి అధ్యక్ష కార్యదర్శులు శ్రీ ఆవల రాజారెడ్డి, ఆకుల రాజేందర్, గర్రెపల్లి అరుణ్ కుమార్, సురేందర్ రాజు, దాసరి రవీందర్ ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్ మరియు అనేకమంది పెద్దలు, పూర్వ విద్యార్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెన్షన్ల విషయంలో

## దేశానికి తెలంగాణ రాష్ట్రం మార్గదర్శకం

**ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**



**జగిత్యాల అక్టోబర్ 18 (ప్రజామంటలు):** జగిత్యాల బిఅర్ఎస్ పార్టీ కార్యాలయం మోతే రోడ్డులో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మీడియా సమావేశం. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....బిఅర్ఎస్ ప్రభుత్వ మానిఫెస్టో దేశంలో ఎన్నడూ ఏ పార్టీ లు అమలు చేయలేదు. 90 లక్షల కుటుంబాలకు ప్రతి కుటుంబానికి భీమా కెసిఆర్ ధీమా...చాలా గొప్ప పథకం. 1 లక్ష మంది రైతులు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు 5 వేల కోట్ల పైన లబ్ది పొందారు. పెన్షన్ల విషయంలో దేశానికి తెలంగాణ రాష్ట్రం మార్గదర్శకం. ఎన్నికల తర్వాత పంటకు 16 వేల చొప్పున రైతు బందు అమలు. దేశానికి దిక్సూచి తెలంగాణ. తెలంగాణ రాష్ట్రానికి గ్యారంటీ ముఖ్యమంత్రి ,హ్యాట్రిక్ ముఖ్యమంత్రి కెసిఆర్. ప్రతి పక్షాలకు గ్యారంటీ పథకాలు, గ్యారంటీ ముఖ్యమంత్రి లేడు అని అన్నారు. తెలంగాణ ప్రజలకు కెసిఅర్ ఒక భరోసా అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగం అభివృద్ధి. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్, మాజీ జెడ్పీటీసీ ముక్క శంకర్, మండల పార్టీ అధ్యక్షుడు బాల ముకుందం, సీనియర్ నాయకులు దావ సురేష్, సమిండ్ల శ్రీనివాస్, చెట్ పల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



**రూ. 50 వేల కన్నా ఎక్కువ నగదు ఉన్నందున డబ్బు సీజ్**

**మల్లాపూర్ అక్టోబర్ 18 (ప్రజామంటలు):** ఓబులాపూర్ చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీలో భాగంగా ఎటువంటి రసీదులు లేకుండా 50 వేల కన్నా ఎక్కువ నగదును తరలిస్తున్నఇద్దరు వ్యక్తులలో ఒకరి వద్ద నుండి ఒక లక్ష ఇంకొకరి వద్ద 97,000 మొత్తం 1,97,000 లు స్వాధీనం చేసుకొని ఎఫ్ఎస్టి టీం కి అప్పజెప్పడమైనదని ఎస్ఐ నవీన్ తెలిపారు.

## పరామర్శ



జగిత్యాల పట్టణ బి అర్ ఎస్ యువజన నాయకులు దొనకంటి సాయి రామ్ మరణించగా వారి స్వ గ్రామం మల్యాల మండలం పోతారం గ్రామంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ ఎల్ రమణ. ఆయన వెంట జెడ్పీటీసీ రామ్మోహన్ రావు, పాక్స్ చైర్మన్ సాగర్ రావు,పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, పట్టణ యూత్ ప్రధాన కార్యదర్శి శరత్ రావు, తదితరులు ఉన్నారు.

## దుబాయి మిడిల్ ఈస్ట్ సెంటర్ ప్రతినిధులతో

## తెలంగాణ బృందం సమావేశం

**రామ కిష్టయ్య సంగనభట్ల**



**ధర్మపురి అక్టోబర్ 18 (ప్రజామంటలు):** దుబాయి లోని మిడిల్ ఈస్ట్ సెంటర్ ఫర్ ట్రెనింగ్ అండ్ డెవలప్మెంట్ అధినేత డా. అహ్మద్ అల్ హాష్మి, సెక్రెటరీ రిజి జాయ్ తో బుధవారం తెలంగాణ గల్ఫ్ సంఘాల ప్రతినిధులు సమావేశం నిర్వహించారు. భారత్ నుంచి గల్ఫ్ దేశాలకు ఉద్యోగానికి వెళ్లే కార్మికుల కోసం భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న ఒకరోజు ముందస్తు ప్రయాణ అవగాహన శిక్షణ గురించి మంద భీంరెడ్డి మిడిల్ ఈస్ట్ సెంటర్ ప్రతినిధులకు వివరించారు. భారత ప్రభుత్వం ప్రచురించిన అవగాహన పుస్తకాలను వారికి బహుకరించారు. గల్ఫ్ వలస కార్మికుల కోసం భారత ప్రభుత్వం చేపట్టిన మదద్"ఈ-మైగ్రేట్' వ్యవస్థల గురించిన సమాచార పత్రాలను ఇచ్చారు. గమ్యస్థాన గల్ఫ్ దేశమైన యూఏఈ లోని దుబాయికి చేరుకున్న అన్ని దేశాల కార్మికులకు, ఉద్యోగులకు వారు నిర్వహించే 'పోస్ట్ అరైవల్ ఓరియెంటెషన్' అవగాహన కార్యక్రమాల గురించి మిడిల్ ఈస్ట్ సెంటర్ ప్రతినిధులు వివరించారు. ఇండియా నుంచి దుబాయికి వచ్చిన ప్రతినిధులు మంద భీంరెడ్డి, స్వదేశ్ పరికిపండ్ల, దుబాయిలో నివసిస్తున్న రేండ్ల శ్రీనివాస్, రాణి కోట్ల, బీరెల్లి తిరుమల్ రావు, కిరణ్ కుమార్ పీచర పాల్గొన్నారు.

## శేష వాహనంపై భక్తులకు

## దర్శనమిచ్చిన స్వామివారు



**కోరుట్ల అక్టోబర్ 18 (ప్రజామంటలు):** కోరుట్ల పట్టణ ఆదర్శనగర్ లో గల శ్రీ అష్టలక్ష్మి సమేత శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో దసరా శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారు శేష వాహనం పై భక్తులకు దర్శనం ఇవ్వడానికి పట్టణ పురవీధుల ఉండగా వేంచేగా మహిళలు మంగళహారతులతో స్వామివారికి స్వాగతం పలికారు ఈసందర్భంగా ఆలయ అధ్యక్షులు బూరుగు రామ స్వామి గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా దసరా శరన్నవరాత్రోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని అందులో భాగంగా ఉదయం ఆలయంలో నవగ్రహ దోష నివారణ కోసం నవధాన్యాలతో అభిషేకం వ్యాపారాభివృద్ధి కుటుంబ సమస్యలు మానసిక చింతలు తీరి ప్రజలందరూ సుఖసంతోషాలు కలగాలని కోరుతూ శ్రీసూక్త లక్ష్మీ హెూమం, కార్యక్రమాలు సముద్రాల శ్రీరామాచార్యుల వైదిక నిర్వహణలో నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు ఇందుర్తి మధుసూదనాచారి, అభినయ్ కుమారా చార్యులు శ్రీకాంత్ ఆచార్యులు, పెరంబుదూరి శ్రీనివాస్, ఎలిశెట్టి భూమారెడ్డి, చౌటుకూరి అంజయ్య గౌడ్, ముత్యాల గంగాధర్, వెంకటేశ్వరరావు, మహేష్, వెంకట్రాములు, సురేష్, చిలుక గంగాధర్, రమేష్, కిరణ్, భూమయ్య, సతీష్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

**ప్రజల కష్ట సుఖాలలో పాలుపంచుకుంటా**

## హ్యాట్రిక్ విజయం సాధిస్తాం

**ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి**



**హుజురాబాద్ అక్టోబర్ 18 (ప్రజామంటలు):** హుజురాబాద్ నియోజకవర్గం లోని ప్రజల కష్ట సుఖాలలో తాను ఒకడిగా కలిసిపోయి పాలుపంచుకుంటానని, సిఎం కేసీఆర్ ఆశీస్సులతో హుజురాబాద్ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ హుజురాబాద్ నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం హుజూరాబాద్ పట్టణంలో సిటీ సెంటర్లో టిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .....బిఆర్ఎస్ పార్టీ ప్రజలతో మమేకమై పనిచేస్తుందని అందరితోపాటు నేను కూడా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తనేనని అన్నారు. హుజురాబాద్ అభివృద్ధి చెందాలంటే కచ్చితంగా బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు దిశ నిర్దేశాల మేరకు నడుచుకుంటూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. ఏడేళ్ల పాలనలో హుజురాబాద్ ఎమ్మెల్యే గా ఉన్న ఈటెల రాజేందర్ ఏం అభివృద్ధి పనులు చేశారని ఆయన ప్రశ్నించారు. తనకు సూటిగా మాట్లాడడం ఒకటే వస్తుందని మాట చెప్తే కచ్చితంగా నెరవేరుస్తానని అన్నారు. హుజురాబాద్ పట్టణంలో పార్టీ కార్యాలయాన్ని త్వరలో నిర్మిస్తానని అన్నారు. గులాబీ జెండా ఎగిరేందుకు కార్యకర్తలు సమన్వయంతో కలిసికట్టుగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, మండల అధ్యక్షులు ఐలయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, ఎంపీపీ ఇరుమల రాణి, జడ్పీటీసీ పడిదం బక్కారెడ్డి, సామాజిక సహాయకర్త వర్ధినేని రవీందర్రావు, పలువురు కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

prajamantalau daily pages (19-10)_times of varha main (13-2).qxd 10/19/2023 5:18 AM Page 6



# ఊపా చట్టాన్ని రద్దు చేయాలి

**దశాబ్ద పాలనలో ప్రజాస్వామిక విలువలు, హక్కులు విధ్వంసం**

**పౌరులపై, జర్నలిస్టులపై అక్రమ నిర్బంధం, అక్రమ కేసులు**

**ఎన్ఐఎ ను ఎత్తివేయాలి**

**కరీంనగర్ రౌండ్ టేబుల్ సమావేశంలో డిమాండ్**



**కరీంనగర్ / జగిత్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18 (ప్రజామంటలు):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దశాబ్ద పాలనలో ప్రజాస్వామిక విలువలు, హక్కులు విధ్వంసం అయ్యాయని పౌరులపై అక్రమ నిర్బంధం మరింత పెరిగి పోయిందని హక్కుల సంఘాలు, ప్రజా సంఘాలు మండిపడ్డాయి. బుధవారం కరీంనగర్ లోని ప్రెస్ భవన్ లో పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సీపతి రాజగోపాల్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. 23 ప్రజా సంఘాల ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, విద్యార్థి, యువజన సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... ఊపా చట్టాన్ని రద్దు చేయాలని, ఎన్ఐఎ ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దశాబ్ద పాలనలో వైఫల్యాలను వారు ఎండగట్టారు. దేశంలో ఉపా చట్టంతో, యన్.ఐ.ఏ.దాడులతో పాటు జర్నలిస్టులు, మేదావులు, ప్రజా స్వామిక వాదులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తి వేయాలని యన్.ఐ.ఎ ను పూర్తిగా రద్దు చేయాలని రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానించారు. రానున్న ఎన్నికల సందర్భంగా ఓట్ల కోసం వచ్చే రాజకీయ పార్టీలను నాయకులను ఉపా చట్టాన్ని యన్.ఐ.ఎ ను రద్దు చేయాలన్న డిమాండ్ల ను వారి మానిపేస్టోలో పెట్టాలని ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. ఖమ్మం నుండి మంచిర్యాల వరకు ఉన్న గోదావరి పరివాహక ప్రాంతాలలో ఎన్నికల నేపథ్యంలో సాయుధ పోలీసుల కూంబింగులను వెంటనే నిలిపి వేయాలని, తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాంగ విరుద్ధంగా నిర్వహిస్తున్న కార్డెన్ సెర్చులను అక్రమ అరెస్టులను నిలిపి వేయాలన్నారు. గత పది ఐదు రోజులుగా దేశ వ్యాప్తంగా 3 అక్టోబర్ 2023 న న్యూస్ క్లిక్ ఎడిటర్ ప్రబీర్ పురా కాయస్త హెచ్ఆర్ హెడ్ తో పాటు 85 మంది జర్నలిస్టుల పై ఉపా కేసు నమోదు చేయడం పై, ప్రముఖ రచయిత్రి అరుంధతి రాయి పై ఉపా కేసు పై కరీంనగర్ ప్రెస్ క్లబ్ లో చర్చించి ఆకేసుల ఎత్తివేత కు పోరాటం చేయాలని తీర్మానం చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రతిపక్ష పార్టీలు సిపిఐ, సిపియం, కాంగ్రెస్, బియస్పి, జైబీంఆర్మీ, విరసం ఆరసం, కె.యన్.పి.యస్. 23 ప్రజా సంఘాలు, టిపిఎఫ్, దళిత లిబరేషన్ ఫ్రంట్, రైతుసంఘం, జర్నలిస్టుసంఘాలు, ఆదివాసి తుడుం దెబ్బ, విద్యార్థి, యువజన, తదితర సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి యన్.నారాయణ రావు, సహయ కార్యదర్శి మాదన కుమార స్వామి, రౌండ్ టేబుల్ కు అధ్యక్షతగా పౌరహక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు శ్రీపతి రాజగోపాల్ , వివిధ పార్టీల నాయకులు, సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, విరసం బాల సాని రాజయ్య, టిపిఎఫ్ మల్లాగౌడ్, అరసం లెనిన్, కె.యన్.పి.యస్. అబినవ్, దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వాడీ సుదర్శన్, సిపియం యంవి రెడ్డి, కాంగ్రెస్ జి.ప్రభాకర్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జోజి రెడ్డి, టిజెఎసి చైర్మన్ వెంకటమల్లయ్య, బిఎస్పీ కరీంనగర్ సంజయ్ కుమార్, ఎస్సీ ఎస్టీ ఉప కులాల ఐక్యవేదిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆనందంతో ఒత్తిడిని జయిస్తేనే మానసిక ఆరోగ్యం

**మానసిక నిపుణులు డాక్టర్ మధుసూదన్**

**సీనియర్ సిటీజేన్స్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మానసిక ఆరోగ్య వారోత్సవాలు**

**జగిత్యాల అక్టోబర్ 18 (ప్రజామంటలు):** ప్రస్తుత పరిస్థితుల్లో శారీరక ఆరోగ్యం బాగుపడాలంటే మానసిక ఆరోగ్యం బాగుండాలని, అప్పుడే ఆనందంగా ఒత్తిడిని తగ్గించు కోవచ్చని, అందుకు ప్రతి రోజు మెడిటేషన్ చేయాలని ప్రముఖ మానసిక నిపుణులు డాక్టర్ మధుసూదన్ అన్నారు.తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో అసోసియేషన్ కార్యాలయంలో ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాల వేడుకల్లో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు.మానసిక ఆరోగ్యం, వృద్దాప్యములో మానసిక సమస్యలు వాటి పరిణామాలు, నివారణ అంశాలను డాక్టర్ మధుసూదన్ వివరించారు. సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ.... మనసు బాగో లేనప్పుడు నచ్చిన వాళ్ళతో గానీ, చిన్ననాటి స్నేహితులతో గానీ మాట్లాడితే మై%శీ%డ్ రిలాక్స్ అవుతుందనన్నారు. ఇష్టం అయిన పుస్తకాలు చదవాలన్నారు. ప్రముఖ మిమిక్రి కళాకారుడు గుండి ప్రేమ్ కుమార్ తన మిమిక్రి తో అందరినీ అలరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, కార్యదర్శి గౌరిశెట్టి విష్వనాథం, ఉపాధ్యక్షులు పి.సి. హన్మంత రెడ్డి, బొల్లం విజయ్, కోశాధికారి వెలముల ప్రకాష్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి.ఆశోక్ రావు, సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శులు గోపాల్ చారి, బోబ్బాటి కరుణ,విజయ లక్ష్మి, విఠ్ఠల్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, జగిత్యాల పట్టణ అధ్యక్షుడు పి. సతీష్ రాజు, కార్యదర్శి మానాల కిషన్, బి. రాజేశ్వర్, కండ్లే గంగాధర్, గంగరెడ్డి, సంజీవ రావు, కన్నాపూర్ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

**రేణుక ఎల్లమ్మ ఆలయంలో**

## బిఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా పూజలు



**జనగామ అక్టోబర్ 18 (ప్రజామంటలు):** జనగామ నియోజకవర్గంలోని యశ్వంతపూర్ గ్రామంలో ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలోఎం.ఎల్.సి, బిఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి బుధవారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, మేకపోతుల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మాధాపూర్‌లో ఘనంగా తెప్పోత్సవం



**కోరుట్ల రూరల్ అక్టోబర్ 18 (ప్రజామంటలు):** కోరుట్ల మండలం మాధాపూర్ గ్రామంలో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న దుర్గ శరణ్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజున వేద పండితులు పాలెపు రామ కృష్ణ శర్మ వైదిక నిర్వాహణలో తెప్పోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ దారిశెట్టి లావణ్య, గ్రామ సర్పంచ్ దారిశెట్టి రాజేష్ మరియు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

**ఎమ్మెల్సీ బండ ప్రకాశ్**



**సికింద్రాబాద్ అక్టోబర్ 18 (ప్రజామంటలు):** ప్రజాస్వామ్యంలో ఓటు అనేది చాలా విలువైన దని, ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలంగాణ ముదిరాజ్ మహా సభ అద్యక్షులు , ఎమ్మెల్సీ బండ ప్రకాశ్ ముదిరాజ్ పిలుపు నిచ్చారు. ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ....ఓటు హక్కు అనేది రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కు అని అన్నారు. బండ ప్రకాశ్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆలిండియా ముదిరాజ్ సమాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్లు , మహిళా విభాగం అద్యక్షురాలు మందుల వరలక్ష్మి ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్చం అందచేసి, శాలువాతో సత్కరించారు.

## గుడిసెవాసులకు కొమ్మూరి ఆర్థిక సహాయం



**జనగామ అక్టోబర్ 18 (ప్రజామంటలు):** జనగామ పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ దగ్గర రోడ్డు మీద గుడిసె చేసుకుని నివసిస్తున్న నిరుపేద కుటుంబాన్ని టిఆర్ఎస్ పార్టీకి చెందిన ఐదో వార్డు కౌన్సిలర్ దౌర్జన్యంగా గుడిసెను తొలగించడంతో రోడ్డున పడ్డారు. ఆ కుటుంబాన్ని పరామర్శించి అధైర్యపడద్దని మీకు నేను అండగా ఉంటానని తెలిపి జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి బుధవారం ఆర్థిక సహాయం అందించారు. అలాగే పిసిసి మెంబర్ చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రమల్ల సుధాకర్, జనగామ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ యం.డి అన్వర్ నివాసాలకు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రతాపరెడ్డి వెంట జనగామ మున్సిపల్ మాజీ చైర్మన్ వేమళ్ళ సత్యనారాయణ రెడ్డి, కంచ రాములు, చారబుడ్ల దయాకర్ రెడ్డి, పిఎసిఎస్ వడ్లకొండ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి , ఉడత రవి యాదవ్, మేడ శ్రీనివాస్, మంత్రి శ్రీశైలం, మోటె శ్రీనివాస్, బోట్ల నర్సింగరావు పిట్టల సతీష్,ఆకుల లక్ష్మయ్య, బొరేల్లి సిద్ధులు, కుమార్, దాసరి క్రాంతి, బక్క ప్రవర్దన్, గాజుల రాజు ఉన్నారు.

## కోరుట్ల వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో బతుకమ్మ వేడుకలు



**కోరుట్ల అక్టోబర్ 18 (ప్రజామంటలు):** కోరుట్ల పట్టణంలోని విరాట్ నగర్ లోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో స్వర్ణకార సంఘ మరియు స్వర్ణకార మహిళా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతికగా ఉన్నటువంటి బతుకమ్మ తొమ్మిది రోజులు మహిళలు ఎంతో సంతోషంగా ఆడుతూ పాడుతూ బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించిన మహిళలు ఇట్టి కార్యక్రమంలో స్వర్ణకార మహిళలు ఇందూరి లావణ్య, పబ్బోజి శోభ, బెజ్జారపు కల్పన, ఇందూరి ఉమారాణి,గిన్నెల స్వాతి, మండలోజు పద్మ, బెజ్జారపు మాలతి, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు మరియు స్వర్ణకార సంఘ అధ్యక్షుడు ఇందూరి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి బెజ్జారపు చందు, ఇందూరి సత్యం, తునికి భాస్కర్, బెజ్జారపు రాజు, తెలంగాణ రాష్ట్ర స్వర్ణకార సంఘం కార్యదర్శి పబ్బోజి లక్ష్మీనారాయణ, మండలోజి సదానంద చారి,శ్రీరాముల శ్రీనివాస్, ఇందూరి ఆనంద్, పబ్బోజి లవన్, మండలోజి సురేష్, మూడపల్లి శ్రీనివాస్ మరియు స్వర్ణకార సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఎర్రగొల్ల పహాడ్ సర్పంచ్‌ను తక్షణమే సస్పెండ్ చేయండి



**జనగామ అక్టోబర్ 18 (ప్రజామంటలు):** జనగామ జిల్లా జనగామ మండలంలో ఎర్రగొల్లపహడ్ గ్రామ సర్పంచ్ వంగ రేణుక భర్త శంకర్ కు సర్పంచిగా వ్యవహరిస్తూ భయబాంత్రులకు గురి చేస్తున్నట్లు రుజువైన జనగామ జిల్లా కలక్టర్ షోకాజ్ నోటీసు ఇచ్చి సస్పెండ్ చేయక పోవడం పట్ల గ్రామ ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇక వివరాల్లోకి వెళ్లినట్లయితే ఎర్రగొల్ల పహాడ్ గ్రామ సర్పంచ్ రేణుక భర్త శంకర్ గ్రామపంచాయతీలో నేను చెప్పిందే వినాలి నేనే సర్పంచ్ అంటూ గ్రామ సిబ్బందిని, సెక్రటరీని మిగితా సిబ్బందిని కూడా బెదిరిస్తున్నారు. శంకర్ కు ఏమీ అధికారం లేకున్న గ్రామ జనరల్ బాడీ మీటింగ్ లో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, సెక్రటరీ, గ్రామ సిబ్బంది మధ్యలో కూర్చొని నేను చెప్పిందే వినాలి లేకుంటే సిబ్బంది మొత్తాన్ని తిసేస్తా అంటూ బెదిరిస్తున్నారు. ఈ క్రమంలో తగిన ఆధారాలు ను సేకరించి పూర్తి వివరాలు పిర్యాదుదారుడు పన్నీరు భానుచందర్ జిల్లా అధికారులకు పిర్యాదు చేశారు.అధికారులు ఫిర్యాదులను నిశితంగా జ పరిశీలించి సర్పంచ్ భర్త శంకర్ పై వచ్చిన ఆరోపణలు వాస్తవమని తెల్చారు.ఈ నేపద్యంలో అధికారులు సర్పంచ్ భర్త శంకర్ కు షోకాజ్ నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారే కానీ తగు చర్యలు తీసుకుకోలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. అధికారులు తక్షణమే సర్పంచ్ ను సస్పెండ్ చేయాలని గ్రామ ప్రజలు, దరఖాస్తు దారుడు పన్నీరు భానుచందర్ ఈ సందర్భంగా కోరారు.

## పోస్టల్ బ్యాలెట్ జారి చేయుటకు బిఎల్వోలకు సూచనలు

**తహసిల్దార్ జి. ప్రసాద్**



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 18 (ప్రజామంటలు):** ఇబ్రహిం పట్నం మండలములో సమస్త బిఎల్ఓ లు మరియు బిఎల్ఓ సూపర్ వైసర్స్ లకు ఓటర్ల గురించి, పోస్టల్ బ్యాలెట్ గురించి తగుచూచనలు చేసిన తహసిల్దార్ జి ప్రసాద్, 1. ప్రస్తుత ఓటరు జాబితాలో నమోదు గల పిడబ్ల్యూ డి వికాలంగుల 80 సంవత్సరాలు పైబడి నడవలేని స్థితిలో ఉన్న (పోలింగ్ బూత్ వరకు రాలేని నడవలేని) ఓటర్ లను గుర్తించి వారికి పోస్టల్ బ్యాలెట్ జారీ చేయుట కొరకు ఫామ్ 12డీ నింపి జారీ చేయుటకు, 2 పోలింగ్ కేంద్రం వరకూ వాహనంలో తరలించి వారి ఓటు హక్కును వినియోంచుకునే వారి వివరములు, 3. ఏ ఎస్ డి జాబితావారి వివరములు కార్యాలయములో సమర్పించుట కు, 4. విఐపి ఓటర్ లను( ప్రజా ప్రతినిధులు) గుర్తించి వారి వివరములు ఆన్లైన్ యందు నమోదు చేయుటకు కార్యాలయంలో సమర్పించుటకు ఆదేశించినారు ఇట్టి సమావేశములో గిర్దావార్లు ఎస్. రమేష్ , కె.గంగాధర్ మరియు రెవెన్యూ సిబ్బంది హాజరైనారు.

## సికింద్రాబాద్ యూరో కిడ్స్ స్కూల్‌లో బతుకమ్మ వేడుకలు




**సికింద్రాబాద్ అక్టోబర్ 18 ( ప్రజామంటలు ):** పద్మారావు నగర్‌లోని యూరో కిడ్స్ స్కూల్ లో చిన్నారి విద్యార్థులు బతుకమ్మ పండుగను సంప్రదాయబద్దంగా, ఘనంగా నిర్వహించారు. రంగు,రంగుల వివిద రకాల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మ లను స్కూల్ ఆవరణలో పెట్టి, బతుకమ్మ పాటలు పాడుతూ, ఆడిన చిన్నారులు అందరిని అలరించారు. చిన్నారులు లయబద్దంగా కోలాటం ఆడారు. ఈసందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్తార్ విద్యావతి మాట్లాడుతూ..చిన్నారులకు మన సంప్రదాయాలు, సంస్కృతిపై అవగాహన కలిగించేందుకు తాము పాఠశాలలో ప్రతి పండుగను సంప్రదాయ బద్దంగా నిర్వహిస్తున్నామన్నారు. పండుగ ఉత్సవాల నిర్వహణ సమయంలో పండుగ విశిష్టతను చిన్నారులకు తెలియచేస్తున్నామని తెలిపారు. బతుకమ్మ వేడుకల్లో ప్రిన్సిపాల్ ఎస్తార్ విద్యావతి, కరస్పాండెంట్ థామస్ ఉదయ్ కుమార్, టీచర్లు ఫర్జానా, నవ్యత, వసుధ, నీరజ, ప్రసన్న, సోని, శ్రీవాణి, అయేషా, సుజి, పద్మ, రేణుక, చందన, పుష్ప, సుకన్య, ప్రాన్సినా, భాగ్య, పద్మ , సిబ్బంది పాల్గొన్నారు.

## విశేషంగా ఆకట్టుకున్న శాకాంబరి అలంకరణలో దుర్గాదేవి



**గొల్లపల్లి అక్టోబర్ 18 (ప్రజా మంటలు):** గొల్లపల్లి హనుమాన్ మందిర్లో విజయదుర్గా శరన్నవరాత్రి ఉత్సవ వేడుకలలో భాగంగా కూష్మాండ రూపిణియైన మంగళవారం చేసిన శాకాంబరి అలంకరణలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

**శాకాంబరి ప్రత్యేకతలు:** పూర్వకాలంలో భూలోకంలో అనావృష్టి సంభవించి, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురైన నేపథ్యంలో, మునీశ్వరులంతా జగన్మాతను స్తుతించి, ఆకలి దప్పులతో అలరారు తున్న ప్రజలను కాపాడాలని ప్రార్థించారు. అప్పుడు ఆది దేవత కరుణించి 'శతాక్షీదేవి'గా ప్రజలచే కొలువ బడుదునని, తన దేహం నుండి అనేక విధములైన శాకములు ఉద్భవించి, సకాల వర్షాలు కురిసి, పాడి పంటలు సమృద్ధిగా కలిగి, భూతలం సస్యశ్యామలమై సుభిక్షంగా మారి భూలోకంలో ప్రజలు సుఖ శాంతులతో వర్ధిల్లగల రని అభయ మిచ్చినట్లు పురాణ కథనాలు. అప్పటి నుండి శరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారిని శాకాంబరీ మాతగా అలంకరించి పూజించడం ఆచారంగా వస్తున్నది. శ్రీశాకాంబరీతి పాఖ్యానంలో తదాయ స్యాంమేహం భువి అని చండీపాఠంలో వర్ణించిన రీతిలో బెండ, ఆలు, టమాటా, దొండ ఆదిగా కూరగాయలతో మాతను అలంకరించారు బుధ వారం ఇట్టి కూరగాయలతో మహా అన్నదాన కార్యక్రమంలో నిర్వహించారు. భవానీలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయదుర్గా సేవా సమితి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.



జనగామ మండలం వెంకిర్యాలలో సర్వాయి పాపన్న విగ్రహ నిర్మాణం కోసం పెంబర్తి గ్రామ వాసి, బిఆర్ఎస్ నాయకులు కోండబోయిన రాజు యాదవ్ 5 వేల రూపాయలు విరాళం అందజేత. పాల్గొన్న తాళ్లపల్లి అశోక్ గౌడ్, కృష్ణ గౌడ్, అంజయ్య గౌడ్, శివరాం గౌడ్, సిద్దిరాములు గౌడ్, బుచ్చి రాములు గౌడ్, గొల్లురి నరేందర్ గౌడ్, మల్లేషం, పర్వయ్య

# ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి



## 31 అక్టోబర్ 2023 వరకు 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటర్ గా నమోదు చేసుకోవాలి

### సాక్ష్యం యాప్ ద్వారా దివ్యాంగులకు ఇంటి వద్దకే వాహనాలు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య

**జనగామ అక్టోబర్ 18 (ప్రజామంటలు):** జనగామ కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ఎన్నికల నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... 31 అక్టోబర్ 2023 వరకు, 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు అందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు స్వేచ్ఛ వాతావరణం లో బాధ్యతగా ఓటు హక్కు వినియోగించుకోవాలని, సమాజంలో అత్యంత విలువైనది, వజ్రాయుధం లాంటిది ఓటు హక్కు అని దాని ద్వారా ఏదైనా సాధించవచ్చున్నారు. యువతి యువకులు ప్రజలందరూ ఓటు ప్రాముఖ్యత గురించి తెలుసుకొని ఓటును తప్పకుండా వినియోగించుకోవాలని ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకుని మెరుగైన సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేసుకోవాలని సూచించారు. కేంద్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఓటు అవగాహన, ప్రాముఖ్యత పై అనేక కార్యక్రమాలు చేపడుతుందని జిల్లా వ్యాప్తంగా పకడ్బందీగా ఆ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సామాజిక మాధ్యమాలు వివిధ కళారూపాల ద్వారా కార్యక్రమాలు ప్రచారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలు ఇతర ఏదైనా విషయాలకు సంబంధించి వ్యక్తిగత, మతపరమైన, దూషణలు పత్రికా ప్రకటనలు చేయడం, ఉద్దేశపూర్వక వార్తలు తదితర అంశాలను ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, ఎన్నికల సంఘం, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోబడును ఆయన గుర్తుకు చేశారు. ఎన్నికలకు సంబంధించి ప్రతి రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయం కలెక్టర్ ఆఫీస్ లో కూడా ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి (1950) టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయడం జరిగిందని నేరుగా గాని ఈ టోల్ ఫ్రీ నెంబర్ గాని ఏదైనా ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు ఉంటే చేయవచ్చని ఆయన పిలుపునిచ్చారు.

### జిల్లాలోని రిటర్నింగ్ అధికారుల హెల్ప్ డేస్ నెంబర్ల వివరాలు:

రిటర్నింగ్ అధికారి కార్యాలయం జనగామ, హెల్ప్ డెస్క్ నెంబర్.7416784671., రిటర్నింగ్ అధికారి కార్యాలయం పాలకుర్తి హెల్ప్ డెస్క్ నెంబర్ 08716 293571., రిటర్నింగ్ అధికారి కార్యాలయం స్టేషన్ ఘన్పూర్ హెల్ప్ డెస్క్ నెంబర్.087111-298066. లలో సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణపై మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, అంచనాల కమిటీ ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, సోషల్ మీడియా, ఐటీ సైబర్ క్రైమ్, వీడియో సర్వేలైన్ సిస్టం, ఎన్నికల విభాగం, సిబ్బంది నిత్యం విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు.

## హుజూరాబాద్ కోర్టులో బతుకమ్మ సంబరాలు



**హుజూరాబాద్ అక్టోబర్ 18 (ప్రజామంటలు):** హుజూరాబాద్ కోర్టులో బతుకమ్మ ఉత్సవాల సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఆధ్వర్యంలో జరిగిన సంబరాలలో మహిళ న్యాయవాదులు, కోర్ట్ సిబ్బంది పాల్గొని బతుకమ్మలను రంగు రంగుల పూలతో చక్కగా అలంకరించి ఆట పాటలతో అలరించారు. చక్కగా అలంకరించిన బతుకమ్మల కు సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వర్ బహుమతులు ప్రదానం చేసినారు. ఈ సంబరాలలో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు కంకణాలు భగవాన్ రెడీ, ఉపాధ్యక్షులు యతిపతి అరుణ్ కుమార్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్ట్ సిబ్బంది మరియు కోర్ట్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జగిత్యాల మార్కండేయ దేవాలయంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి కి గురువారం "బోనాల పండుగ". అందరూ ఆహ్వానితులేనని ఆహ్వానం పలికిన కార్యక్రమ నిర్వాహకులు, దుర్గా మాలాధారణ భక్తులు




# శ్రీలీల ఎక్కువగా ఆ పనే చేస్తుందటా..!



ఇప్పుడు తెలుగు చిత్రపరిశ్రమలో అగ్ర కథానాయకురాలిగా అందరి అగ్ర నటుల పక్కన చేస్తూ ఒక సెన్సేషన్ క్రియేట్ చేస్తున్న నటి శ్రీలీల . ఆమె చిత్రాలు 'భగవంత్ కేసరి' ఈ నెల 19న విడుదల అవుతుండగా, ఇంకో సినిమా 'ఆదికేశవ' వచ్చే నెల నవంబర్ 10వ తేదీన విడుదలవుతోంది. 'భగవంత్ కేసరి' లో బాలకృష్ణ కథానాయకుడు కాగా, అందులో శ్రీలీల అతనికి కూతురుగా నటిస్తోంది. అనిల్ రావిపూడి దర్శకుడు, ఆ సినిమా మీద భారీ అంచనాలు వున్నాయి. ఇక 'ఆదికేశవ' సినిమాలో వైష్ణవ తేజ సరసన నటిస్తోంది. దీనికి శ్రీకాంత్ రెడ్డి దర్శకుడు, ఇది ఒక వ్యాపారాత్మకమైన సినిమా. ఇందులో అన్ని అంశాలూ మిళితమై వుంటాయని చెపుతోంది శ్రీలీల. ఈ రెండు సినిమాలే కాకుండా, శ్రీలీల ఇంకా చాలా సినిమాల్లో నటిస్తోంది. మహేష్ బాబు పక్కన 'గుంటూరు కారం', పవన్ కళ్యాణ్ తో 'ఉస్తాద్ భగత్ సింగ్', మధ్యలో నితిన్‌తో 'ఎక్స్ట్రా ఆర్డినరీ మేన్' సినిమాలో కూడా చేస్తోంది. అయితే ఇలా వరస సినిమాలు చేస్తున్న ఆమె మరి ఎప్పుడు నిద్రపోతుంది, ఇన్ని సినిమాల పాత్రలు ఎలా గుర్తుచుకుంటుంది అంటే, అన్నీ గుర్తుంటాయి అని చెప్తోంది. నేను ఏ సినిమా చేసినా ముందుగా నా సన్నివేశాలని తెప్పించుకుంటాను, అలాగే నేను చేసే సన్నివేశానికి ముందు తరువాత ఏమి జరుగుతుందో దర్శకుడిని అడిగి తెలుసుకుంటాను అని చెప్పింది. అన్నీ గుర్తుంటాయి అని అంటోంది శ్రీలీల. అయితే ఆమె షూటింగ్ నుండి ఇంటికి, లేదా ఒక సినిమా లొకేషన్ నుండి ఇంకో లొకేషన్ కి వెళ్ళినప్పుడు కారులో ట్రావెల్ చేస్తుంది. అయితే కారులోకి ఎక్కగానే ఆమె ఏమి చేస్తుందో తెలుసా? కారులో వెంటనే నిద్రపోతుంది. "అవును, ఇది నిజం, నేను కారు ఎక్కగానే వెంటనే నిద్రపోతాను," అని చెప్పింది శ్రీలీల. అంటే ఆమె ఎంత బిజీగా వుందో అర్థం అవుతుంది. ఒక తెలుగు అమ్మాయి, చాలా సంవత్సరాల తరువాత ఇలా అగ్ర నటీమణిగా చలామణీ అవుతూ అగ్ర నటుల పక్కన చేస్తూ ఉండటం స్ఫూర్తిదాయకం అనే చెప్పాలి.



# యాక్షన్‌తో ప్రేక్షకుల ముందుకు విజయ్‌దేవరకొండ

విజయ్ దేవరకొండ, దర్శకుడు రాహుల్ సాంకృత్యన్ కాంబినేషన్‌లో వచ్చిన సూపర్ నేచురల్ కామెడీ థ్రిల్లర్ 'ట్యాక్సీవాలా'. యూనిక్ కాన్సెప్ట్‌తో వచ్చిన ఈ సినిమా ప్రేక్షకులని అలరించింది. ఇప్పుడు వీరి కాంబినేషన్ మళ్ళీ రిపీట్ కాబోతోంది. శ్యామ్ సింగరాయ్ తర్వాత రాహుల్ సాంకృత్యన్ మరో ప్రకటన రాలేదు. ఈ గ్యాప్ లో విజయ్ కోసం ఓ కథని రెడీ చేశారు. ఈ స్క్రిప్ట్ పనులు దాదాపు చివరి దశకు వచ్చాయి. రాయలసీమ బ్యాక్‌డ్రాప్‌లో, పీరియాడిక్ యాక్షన్ మూవీగా ఈ కథ ఉండనుందని తెలుస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేనీ, యలమంచిలి రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ఇటీవలే వారి నిర్మాణంలో ఖుషీ సినిమా చేశారు విజయ్ దేవరకొండ. ప్రస్తుతం పరశురామ్ దర్శకత్వంలో 'ఫ్యామిలీ స్టార్' మూవీలో బిజీ గా వున్నారు విజయ్. రాహుల్ సాంకృత్యన్ తో చేసే సినిమా వచ్చే ఏడాది సెట్స్‌పైకి వెళ్లనుంది.

## ఉమామహేశ్వరి గుడిలో శ్రీ శ్రీ మహాలక్ష్మి అమ్మవారు దర్శనం



**జనగామ అక్టోబర్ 18 (ప్రజామంటలు):** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జనగామ పట్టణంలోని గుండ్లగడ్డ ఉమామహేశ్వరి గుడిలో శ్రీ శ్రీ మహాలక్ష్మి అమ్మవారు దర్శనమిచ్చారు. మంగళ ప్రద దేవత శ్రీమహాలక్ష్మీ దేవి అలంకారం అష్టరూపాలతో అష్ట సిద్ధులు ప్రసాదించే దేవత. రెండు చేతులలో కమలాలని ధరించి, వరదాభయ హస్తాల్ని ప్రదర్శిస్తూ, పద్మాసనిగా దర్శనమిచ్చింది. ఆది పరాశక్తి మహాకాళీ, మహాలక్ష్మీ, మహా సరస్వతి రూపాలు ధరించింది. ఆ ఆదిపరాశక్తి రూపంగానే మహాలక్ష్మీ అలంకారం జరుగుతుంది. అమ్మవారికి కుంకుమ అర్చన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. అనంతరం దీపం దీపం నైవేద్యం సమర్పించి అమ్మవారి పారాయణం పట్టించి భక్తులకు ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో అయ్యగారు రామశర్మ, మిర్యాల రాజేష్ భార్గవ, గుడి కమిటీ సభ్యులు, శ్రీకాంత్, భక్తులు విజయ్, విఘ్నేష్ స్వాతి, పార్వతి అరుణ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు



**జనగామ అక్టోబర్ 18 (ప్రజామంటలు):** జనగామ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు బుధవారం నిర్వహించారు. జనగామ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బైరి శ్రీనివాస్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ వేముల శేఖర్, కళాశాల జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ వస్కుల శ్రీనివాస్, మరిపెల్ల రవిప్రసాద్, మహిళా అధ్యాపకులు శతి నందిని పటేల్, వరుధిని, రజిత, ప్రియదర్శిని, రేఖ, సబిహా బేగం, ఇశ్రాత్ భాను పాల్గొన్నారు.

## బిజెపి పట్టణ ఉపాధ్యక్షులుగా రాజేందర్



**జగిత్యాల అక్టోబర్ 18 (ప్రజామంటలు):** భారత జనతాపార్టీ జగిత్యాల పట్టణ ఉపాధ్యక్షులుగా గాదాసు రాజేందర్ ను నియమిస్తూ పట్టణ అద్యక్షులు వీరభత్తిని అనిల్ ఉత్తర్వులు జారీచేశారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో అనీల్ ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గెలుపుకోసం నిరంతరంగా శ్రమిస్తానన్నారు. అలాగే బిజెపి బలోపేతానికి కృషిచేస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన ఎంపీ ధర్మపురి అర్వింద్, జిల్లా అధ్యక్షులు మోరపెల్లి సత్యనారాయణ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భోగ శ్రావణి, పట్టణ అద్యక్షులు అనీల్ కు రాజేందర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శి ఆముద రాజు, కార్యకర్తలు ఉన్నారు.

## హుస్నాబాద్, హుజురాబాద్ నియోజకవర్గాల ఇన్చార్జిగా ఇనుగాల పెద్దిరెడ్డి



**భీమదేవరపల్లి/ హుస్నాబాద్ అక్టోబర్ 18 (ప్రజామంటలు):** హుజురాబాద్, హుస్నాబాద్ నియోజకవర్గాల ఎన్నికల ఇంచార్జిగా మాజీ మంత్రి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఇనుగాల పెద్దిరెడ్డిని సీఎం కేసీఆర్ నియమించారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి సీఎం కేసీఆర్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ రెండు నియోజవర్గ కార్యకర్తలు, ప్రజలతో ఇప్పటికీ పెద్దిరెడ్డికి మంచి సంబంధాలు, పట్టు ఉండటంతో రెండు నియోజవర్గాలకు ఇన్చార్జిగా నియమించినట్లు తెలుస్తుంది. ఇన్చార్జిగా పెద్దిరెడ్డి నియమించడం పట్ల ఆయన అభిమానులు ఏల్తూరి ప్రభాకర్, నవాబ్ పాషా తదితరులు ఆనందం వ్యక్తం చేశారు.



జనగామ జిల్లా లింగాలఘనపురం మండలం కుందారం గ్రామంలో పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం భవనంలో ఉచిత పశు వైద్య శిబిరం బత్తుల బిక్షపతి అధ్యక్షతలో నిర్వహణ. పాడి రైతుల పశువులకి గాలి కుంటి వ్యాధి వ్యాక్సిన్. పాల్గొన్న డాక్టర్ భవనందారెడ్డి.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAG-TIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com